# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com


## డ్రామా థియేటర్‌పై బాంబు దాడి.. వందల సంఖ్యలో శరణార్థులు మృతి

న్యూఢిల్లీ, మార్చి 17: రష్యా దాడిలో దారుణం జరిగింది. వేలాది మంది శరణార్థులు తలదాచుకుంటున్న మారిపోల్ డ్రామా థియేటర్‌పై బాంబు దాడి జరిగింది. ఆ దాడిలో వందల సంఖ్యలో జనం శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. దాడిలో ఎంత మంది మరణించారో ఉక్రెయిన్ ప్రభుత్వం ఇంకా స్పష్టం చేయలేదు. ఈ ఘటన గురించి ఇంకా అధికారిక ధ్రువీకరణ జరగలేదు. కానీ ఈ దాడిని ఎన్నటికీ మరిచిపోలేమని మారిపోల్ సిటీ కౌన్సిల్ తెలిపింది. సమీప ప్రాంతాల్లో భారీగా దాడులు జరుగుతున్న నేపథ్యంలో డ్రామా థియేటర్‌లో ఎంత మంది చనిపోయారో ఇప్పుడే తేల్చలేమని అధికారులు చెబుతున్నారు.


హైదరాబాద్ | శుక్రవారం 18-3-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 189 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## దమ్ముంటే గంగుల మీద పోటీ చేసి గెలువు.. బండికి కేటీఆర్ సవాల్

కరీంనగర్ , మార్చి 17: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌పై మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. కరీంనగర్ పట్టణానికి అర పైసా పని కూడా చేయని బండి సంజయ్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు. దమ్ముంటే మంత్రి గంగుల కమలాకర్‌పై పోటీ చేసి గెలువాలని కేటీఆర్ సవాల్ విసిరారు. కరీంనగర్ జిల్లాలో రూ. 1,067 కోట్ల పనులకు కేటీఆర్ శంకుస్థాపన చేశారు.


ఈ సందర్భంగా కరీంనగర్‌లోని మార్క్‌ఫెడ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు. కరీంనగర్‌ను ఒక లక్ష్మీనగరంగా సీఎం చూస్తారు. ఇక్కడ ప్రారంభించే ప్రతి పని విజయవంతం అవుతుందని కేసీఆర్ నమ్ముతారు. మే 17, 2001న సింహగర్జన సభ పెట్టి తెలంగాణ సాధనకు నాంది పలికారు. తెలంగాణ వచ్చింది. అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. తెలంగాణ రాకముందు రూ. 200 పెన్షన్ ఉండే. ఇప్పుడు ఆసరా పెన్షన్ల కింద రూ. 2016లు ఇస్తున్నాం. ఆసరా పెన్షన్లు పెద్ద మనషుల్లో ఆత్మగౌరవం తీసుకొచ్చింది. బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనది మాత్రమే. భర్తల చేత నిరాదరణకు గురైన మహిళలకు సైతం పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు రూ. 3,016 ఇస్తున్నాం. కులం, మతంతో సంబంధం లేకుండా 18 ఏండ్లు నిండిన అమ్మాయిలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అమలు చేసి లక్షా నూట పదహారులు ఇస్తున్నామని కేటీఆర్ గుర్తు చేశారు.

### కరీంనగర్‌కు 24 గంటల పాటు నీళ్లు

కరీంనగర్ జిల్లాకు మెడికల్ కాలేజీ కేటాయించాం. వచ్చే సంవత్సరం బ్రహ్మాండంగా ప్రారంభం కాబోతున్నది అని కేటీఆర్ తెలిపారు. రూ. 1067 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. కరీంనగర్‌కు ఒకప్పుడు తాగునీటికి ఇబ్బంది ఉండేది. ఇంటింటికీ నల్లా పెట్టి నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. 50 వేల కనెక్షన్లకు 24 గంటల పాటు నీళ్లు ఇస్తామన్నారు. కరీంనగర్ ఎల్ఎండీ వద్ద అద్భుతమైన తీగల వంతెనను నిర్మించారు. రూ. 410 కోట్లతో సదాశివపల్లి దాకా మానేరు రివర్ ఫ్రంట్ పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

### గెలిచి 3 ఏండ్లు అయింది.. రూ. 3 కోట్ల పని కూడా చేయలేదు..

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచిన వ్యక్తి.. ఒక్క పని కూడా చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు టీఆర్ఎస్ ప్రభుత్వం వెయ్యి పనులు చేసింది. వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ స్టేటస్ కరీంనగర్‌కు వచ్చింది. గెలిచి మూడేండ్లు అయింది. కనీసం కరీంనగర్ పట్టణం కోసం రూ. 3 కోట్ల పని కూడా చేయలేదు. దమ్ముంటే చెప్పాలి. కరీంనగర్‌కే కాదు.. సిరిసిల్ల నేతన్నలకు పవర్ లూమ్ కస్టర్ ఇవ్వకుండా మొండి చేయి చూపుతున్నారు. చొప్పదండికి కూడా ఏం చేయలేదు. కాళేశ్వరం ద్వారా పూర్వ కరీంనగర్ జిల్లాను సస్యశ్యామలం చేశామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కనీసం జాతీయ హోదా ఇప్పియ్యలేదు. ఆ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కనీసం పార్లమెంట్‌లో కూడా మాట్లాడలేదని కేటీఆర్ మండిపడ్డారు.




### కమలాకర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలి..

టీఆర్ఎస్ ప్రభుత్వం కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ కేటాయించిందని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్రం నుంచి ఒక మెడికల్ కాలేజీ, ట్రిపుల్ ఐటీ, ఐఐటీ రాలేదు. చివరకు పాలిటెక్నిక్ కాలేజీ కూడా తేలేదు. పొద్దున్నే లేస్తే హిందూ ముస్లిం అంటారు. ఒక గుడి కూడా తేలేదు. ఏం చేతకాదు. కేసీఆర్‌ను తిట్టడం, పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారు. కరీంనగర్ ప్రజలకు పనికొచ్చే పని ఒక్కటి కూడా చేయలేదు. చేనేత సముహాలు, బ్లాక్ లెవల్ క్లస్టర్ ఇవ్వాలని కోరితే కూడా తెప్పించలేదు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అర పైసా పని కూడా చేయలేదు. బూతులు తిట్టడం తప్ప మంచి చేసిందేమీ లేదన్నారు. పిల్లల భవిష్యత్‌కు పనికొచ్చే పనికి ఒకటి కూడా చేయలేదు. పనికిమాలిన మాటలతో కడుపు నిండదు. మతము అనే పిచ్చి కడుపు నింపదు. భారతదేశానికి బువ్వ పెట్టే మొదటి నాలుగు రాష్ట్రాల్లో తెలంగాణ ఉంది. తెలంగాణ ప్రగతి పథంలో దూసుకు పోతోంది. బీజేపీ నాయకులు మాట్లాడే మాటలు డొల్ల మాటలు. బండి బాగా మాట్లాడుతున్నావ్.. దమ్ముంటే గంగుల మీద పోటీ చేసి గెలువాలని సవాల్ విసురుతున్నా. కమలాకర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

## నాలుగు నెలల్లో వైశ్య సదన్‌ను అందుబాటులోకి తీసుకురావాలి : మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట మార్చి 17 : వచ్చే నాలుగు నెలల్లో వైశ్య సదనాన్ని అందుబాటులోకి తీసుకరావాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేటలో జీ+1 విధానంలో నిర్మిస్తున్న వైశ్య సదనం పనులను మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. ఇప్పటికే రూ. 2. 6కోట్లు కేటాయించగా ఆ నిధులు సరిపోకపోవడంతో రూ. 2కోట్లు నిధులు మంత్రి హరీశ్‌రావు మంజూరు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సదనం ప్రదాన పనులు పూర్తికాగా పెండింగ్ పనులైన ఆర్చ్, గేట్, ప్రహరీ, పాల్ సీలింగ్ పనులు పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా వినియోగంలోకి తీసుకరావాలని అధికారులను అదేశించారు. ఇంకా అవసరం అయితే మరిన్ని నిధులు మంజూరు చేస్తానని మంత్రి పేర్కొన్నారు. అలాగే రెండు నెలల్లో గౌడ కమ్యునిటీ భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పనులు ఆలస్యంగా జరుగడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని మున్సిపల్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల, ఎఎంసీ చైర్మన్ పాల సాయిరాం, కౌన్సిలర్లు వినోద్‌గౌడ్, నాయకం లక్ష్మణ్, సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బాలకిషన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ వెంచర్లకు చెక్ పెట్టాలి : అదనపు కలెక్టర్



వరంగల్, మార్చి 17:ములుగు గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ వెంచర్లకు చెక్ పెట్టాలని, అక్రమ కట్టడాలను నిలిపివేయాలని, లేఅవుట్ పర్మిషన్ తప్పనిసరి అని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ములుగు గ్రామం సర్పంచ్ వార్డు సభ్యులతో డి పి ఓ ఆర్ డి ఓ సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ? ములుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమార్ లేఅవుట్ పర్మిషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఇటీవల అక్రమ వెంచర్లపై కంప్లీట్ వచ్చాయన్నారు. లే అవుట్ పర్మిషన్ లేకుండా నూతన ఇండ్లకు నిర్మాణం ఎలా చేస్తున్నారని పర్మిషన్ ఎలా ఇస్తున్నారని అధికారులు అడిగారు. వార్డ్ సభ్యులతో గ్రామ సర్పంచ్ కార్యదర్శి ఫీల్డ్ వెరిఫికేషన్ వెళ్లి రెవిన్యూ సిబ్బందితో సర్వే రిపోర్ట్ సమర్పించాలన్నారు. గ్రామపంచాయతీ పాలకమండలి గ్రామసభ తీర్మానం ప్రకారం అక్రమ కన్ స్ట్రక్షన్స్ జరగకుండా చూసుకోవాలన్నారు. ప్రతి వార్డులో వార్డు సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ములుగు జంగాలపల్లి మల్లంపల్లి ఏరియాలో విపరీతమైన అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని, పర్మిషన్ లేకుండా ఎలా జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలన్నారు. లే అవుట్ అనుమతి చేసుకోకుండా అక్రమ కట్టడాలు జరుగుతుంటే నిర్లక్ష్యం తగదని సూచించారు.ప్రతి గ్రామ సభలో తీర్మానం జరిగిన ప్రతి మినిట్స్ రిపోర్టు తన దగ్గరికి రావాలన్నారు. కన్ స్ట్రక్షన్ జరుగుతున్న భూమి రెవిన్యూ అసైన్డ్ వాటి వివరాలు, దస్తావేజులు పరిశీలించాలన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటే భవిష్యత్తులో పురపాలక సంస్థ ఏర్పాటుకు ఎలా సిఫారసు చేస్తారని అన్నారు. లేఅవుట్ డెవలపర్స్ వస్తే వార్డు సభ్యులకు కనీస అవ్వగాహణ ఉండాలి.. పంచాయతీ సెక్రెటరీ లెటర్ రాసి భూములకు సంబంధించిన దస్తావేజులు పరిశీలించి పర్మిషన్ లకు సంబంధించిన వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే 2019 నుండి వెలిసిన వెంచర్ల యొక్క వివరాలు లే అవుట్ పర్మిషన్ భవన నిర్మాణాలకు పర్మిషన్ సరైన దస్తావేజులు పరిశీలించిన తర్వాత ఇవ్వాలని గ్రామ పంచాయతీ అధికారులకు సూచించారు. ప్రతి వార్డు సభ్యుడికి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడానికి హక్కు ఉందని 2019 పంచాయతీ చట్టం ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. అలాగే పలు సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకొని, వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె రమాదేవి, డి పి ఓ వెంకయ్య, డి ఎల్ పి ఓ దేవరాజ్, ములుగు గ్రామ సర్పంచ్ బి నిర్మల, తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో శ్రీనివాస్, ఏం పి ఓ. హనుమంతు, గ్రామ సెక్రెటరీ కుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పరీక్షలపై శ్రద్ధ పెట్టండి - నిరుద్యోగాన్ని పారద్రోలండి - హోలీ శుభాకాంక్షలు-ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మార్చి 17:ఉద్యోగ నియామక పరీక్షలపై శ్రద్ధ పెట్టడంతో ఉద్యోగాలను సాధించి ప్రభుత్వ పరిపాలనలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. . ఇటీవలే రాష్ట్రంలో 80 వేల పై చిలుకు ఉద్యోగాల భర్తీకి సీఎం కేసీఆర్ ప్రకటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. శ్రద్ధ పెట్టి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి పరిపాలనలో భాగస్వామ్యం అవ్వండి అంటూ ఆమె ఇచ్చిన పిలుపు నిరుద్యోగుల్లో సరికొత్త ఉత్సాహం నింపనుందన్న భావన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ ఓ వీడియో విడుదల చేసిన కవిత.. అందులోనే నిరుద్యోగులకు ఈ పిలుపు ఇచ్చారు. హోలీ సంతోషంగా నిర్వహించుకోవాలని, ఆర్గానిక్ రంగులనే వినియోగించాలని ఆమె రాష్ట్ర ప్రజలను కోరారు.

## మత్స్యకార సంఘాల ప్రతినిధులతో మంత్రి తలసాని భేటీ



హైదరాబాద్, మార్చి 17: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మత్స్యకారులు ఎంతో సంతోషంగా ఉన్నారని పశువంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మత్స్యకారుల ప్రతినిధులతో సమావేవేశమయ్యారు. ఈ సమావేశంలో బండ ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యా, పలు జిల్లాలకు చెందిన గంగపుత్ర, ముదిరాజ్, ఇతర మత్స్యకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలి అనేది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన అనీ మంత్రి తలసాని పేర్కొన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో మత్స్య శాఖకు కనీస గుర్తింపు లేదన్నారు.

ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా రాష్ట్రంలో భారీగా మత్స్యసంపద సృష్టించాలన్నారు. దానిని పేదలకు పంచాలి అనే విధానంతో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు 5 వేల చెరువులు ఉండేవి. కానీ నేడు 23 వేల కు పెరిగాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచితంగా చేప పిల్లలు, రొయ్య పిల్లలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. అర్హులైన ప్రతి మత్స్య కారుడు ప్రభుత్వ లబ్ది పొందేలా సొసైటీలో సభ్యత్వం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటుందని మంత్రి తలసాని వెల్లడించారు.

## యాదాద్రి పునర్నిర్మాణం అద్భుతం- జస్టిస్ ఓకే తిరు కె రామకృష్ణన్



న్యూఢిల్లీ, మార్చి 17:నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్ జోన్ సభ్యులు, జస్టిస్ ఓకే తిరు కె రామకృష్ణన్ కుటుంబసమేతంగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జస్టిస్ కుటుంబ సభ్యులకు ఆర్చకులు చతుర్వేద ఆశీర్వచనంతో పాటు స్వామి వారి ప్రసాదం ఇచ్చారు.అనంతరం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నూతన ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యాదాద్రి పునర్నిర్మాణం అద్భుతంగా ఉందన్నారు. ఆయన వెంట ఆర్డీవో భూపాల్ రెడ్డి, తహసీల్దార్ రాము తదితరులు ఉన్నారు.

## సీనియర్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ ఆఫీసర్ రవి రామకృష్ణ కన్నుమూత

హైదరాబాద్, మార్చి 17: పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి), విజయవాడ అదనపు డైరెక్టర్ జనరల్ వి. రవి రామకృష్ణ గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన 1991 బ్యాచ్ కు చెందిన ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి. ఇప్పటి వరకు తన పదవీ కాలంలో ఎన్నో ప్రతిష్టాత్మకమైన పదవులను అలంకరించారు. డిడి న్యూస్, ఆల్ ఇండియా రేడియో, పత్రికా సమాచార కార్యాలయం, బ్యూరో ఆఫ్ అవుట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్‌లో రవి రామకృష్ణ వివిధ హోదాలలో పనిచేశారు. డిడి న్యూస్ 24/7 ఛానెల్‌ను ప్రారంభించిన బృందంలోని కీలక సభ్యుల్లో ఈయన కూడా ఒకరు. గతంలో కాబూల్‌లో ప్రసార భారతి కరస్పాండెంట్‌గా పనిచేసిన ఈయన, ఆఫ్ఘనిస్తాన్‌లో గందరగోళం, సంఘర్షణ సవాళ్లతో కూడుకున్న పరిస్థితుల్లోనూ క్షేత్ర స్థాయి నుంచి ప్రత్యేక నివేదికలను అందించారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్టులో బోటింగ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్‌నగర్, మార్చి 17: : జిల్లాలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బోటింగ్‌ను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రర్యాటకంగా అభివృద్ధి జరగలేదన్నార.

ఆంధ్రప్రదేశ్‌లోని పాపికొండలు, నాగర్జున సాగర్‌లోని వారి ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసుకున్నారని ఆరోపించారు.

రామప్ప ఆలయం, భూదాన్ పోచంపల్లి మన రాష్ట్రంలోనే ప్రపంచస్థాయి గుర్తింపు పొందటం ఇందుకు నిదర్శనం. అభివృద్ధి చేసేవారిపై విమర్శలు చేయడం మంచి పద్దతి కాదన్నారు. 70 ఏండ్లలో జరగని అభివృద్ధి ఎనిమిదేండ్లలో జరిగింది. వచ్చే ఏడాది వరకు కొయిల్ సాగర్ వద్ద పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీనిచ్చారు. కర్వెన,ఉదండాపూర్ రిజర్వాయర్లకు పర్యాటక శోభ తెచ్చేందుకు ముందస్తుగా ప్రణాళికలు చేపట్టామని మంత్రి తెలిపారు.

## వి-హబ్ ను సందర్శించిన మహిళాకమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

హైదరాబాద్, మార్చి 17: మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సారథ్యంలో కొనసాగుతున్న 'వి-హబ్'ని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి సందర్శించారు. వి-హబ్ ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతు ఇవ్వడానికి ఇలాంటి ప్లాట్‌ఫామ్ ఉండటం ఎంతో ప్రోత్సాహకరం అని అన్నారు. వి-హబ్ బృథంతో జరిగిన సమావేశంలో చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి సీఈఓ దీప్తి రావులను ప్రశంసించారు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటైన ఏకైక కేంద్రం వీ హబ్ అని ఆమె పేర్కొన్నారు.

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



కం॥ జయము మను బొందు భలవుగా
స్వాయము గ నటనమును నేర్చి సాకల్యముగా
ప్రియముగ తెరపై జూపుచు
రయము మన మనములను గెలిచె రత్నా పాఠక్

(మార్చి 18 నటి నత్నాపాఠక్ పుట్టిన రోజు..) -రాధశ్రీ

సెల్: 9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## ఉక్రెయిన్‌లో 7 వేల మందికిపైగా రష్యా సైనికులు మృతి: అమెరికా

వాషింగ్టన్, మార్చి 17:: ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ యుద్ధంలో రష్యా భారీ సంఖ్యలో సైనికులను (ఖీబీబబతిజీని బితీనీనీజూబ) కోల్పోయిందని, పెద్ద సంఖ్యలో సైనికులు గాయపడ్డారని అమెరికన్ ఇంటెలిజెన్స్ అంచనా వేసింది.

ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించిన 20 రోజుల్లోనే ఏడు వేల మందికిపైగా రష్యన్ సైనికులు చనిపోయారని పేర్కొన్నది. ఇది అఫ్ఘానిస్థాన్, ఇరాక్‌లో 20 ఏండ్ల పాటు చేసిన పోరాటంలో చనిపోయిన అమెరికా సైన్యం కంటే చాలా ఎక్కువని వ్యాఖ్యానించింది.

సుమారు లక్షా 50 వేల మందికిపైగా రష్యా బలగాలు ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో పాల్గొంటున్నాయని, ఇందులో 14 వేల నుంచి 21 వేల మంది సైనికులు గాయపడ్డారని చెప్పింది. పోరులో పది శాతానికి మించి సైనికులు గాయపడినా, మృతిచెందినా అది విఫలమైనట్లేనని పేర్కొన్నది.

కాగా, రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా ఇవో జైమాలో జరిగిన 36 రోజుల యుద్ధంలో 7 వేల మంది చనిపోయారని తెలిపింది. కానీ ఉక్రెయిన్‌పై దాడిలో 20 రోజుల్లోనే ఏడు వేల మందిని రష్యా కోల్పోయిందని చెప్పింది.

## దక్షిణ కొరియాలో కరోనా విలయం- ఒక్కరోజే 6 లక్షల కేసులు

న్యూఢిల్లీ, మార్చి 17:దక్షిణ కొరియాలో కరోనా విలయ తాండవం చేస్తోంది. గత నెల రోజులుగా అక్కడ కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. తాజాగా ఒక్కరోజే రికార్డు స్థాయిలో 6 లక్షలకు పైగా కొత్త కేసులు నమోదయ్యాయి.

సౌత్ కొరియాలోకి మహమ్మారి ప్రవేశించిన నాటి నుంచి ఈ స్థాయిలో కేసులు రావడం ఇదే తొలిసారి అని కొరియా వ్యాధి నియంత్రణ, నివారణ సంస్థ (కేడీసీఏ) వెల్లడించింది. దేశంలో 6.21 లక్షల పైచిలుకు కరోనా కేసులు నమోదయ్యాయని.. గురువారం ఒక్కరోజే వైరస్ బారిన పడి 429 మంది మృతి చెందారని కేడీసీఏ తెలిపింది. కొరియాలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 8.25 లక్షలకు చేరుకుందని పేర్కొంది. కేసుల సంఖ్య పెరగడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.

## జమ్ముకశ్మీర్‌లో 175 మంది ఉగ్రవాదులను హతమార్చిన సీఆర్పీఎఫ్

శ్రీనగర్, మార్చి 17:: జమ్ముకశ్మీర్‌లో ఏడాది కాలంలో 175 మంది ఉగ్రవాదులను సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) హతమార్చింది. మరో 183 మంది ఉగ్రవాదులను సజీవంగా పట్టుకున్నది. జమ్ముకశ్మీర్‌తోపాటు ఇతర చోట్ల కార్యకలాపాల గురించి సీఆర్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ కుల్దీప్ సింగ్ గురువారం మీడియాకు వివరించారు. 2021 మార్చి 1 నుంచి 2020 మార్చి 16 వరకు జమ్ముకశ్మీర్‌లో 175 మంది ఉగ్రవాదులను సీఆర్పీఎఫ్ మట్టుబెట్టిందని తెలిపారు. అదే సమయంలో మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల్లో 19 మంది మావోయిస్టులను సీఆర్పీఎఫ్ హతమార్చడంతోపాటు 699 మందిని అరెస్టు చేసినట్లు చెప్పారు. జమ్ముకశ్మీర్‌లో పరిస్థితి అంతా బాగానే ఉందన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత రాళ్లు విసిరే సంఘటనలు చాలా వరకు లేవన్నారు. అలాగే విదేశీ ఉగ్రవాదుల చొరబాట్లు, దాడులు కూడా తగ్గాయని వివరించారు.


కాగా, పలు రకాల సెక్యూరిటీ కవర్ కింద సుమారు 117 మందికి సీఆర్పీఎఫ్ రక్షణ కల్పిస్తున్నదని డీజీ కుల్దీప్ సింగ్ తెలిపారు. వీఐపీ సెక్యూరిటీ వింగ్‌లో 32 మంది మహిళా సిబ్బందిని ప్రవేశపెట్టినట్లు చెప్పారు.

ఇటీవల ముగిసిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 41 మంది వీఐపీల భద్రతను సీఆర్పీఎఫ్ పర్యవేక్షించిందని అన్నారు. ఎన్నికల అనంతరం 27 మంది వ్యక్తులకు భద్రతను ఉపసంహరించినట్లు వెల్లడించారు.

మరోవైపు విధి నిర్వహణలో అమరులైన సీఆర్పీఎఫ్ సిబ్బందికి రిస్క్ ఫండ్ నుంచి అందించే పరిహారాన్ని రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచినట్లు డీజీ కుల్దీప్ సింగ్ వివరించారు. ఇతర కేసుల్లో ఎక్స్‌గ్రేషియాను రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు.

2022లో ఇప్పటి వరకు 10 మంది సిబ్బంది ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. మానసిక ఒత్తిడిని పరిష్కరించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఇందులో భాగంగా సిబ్బంది తమ సమస్యలను చెప్పుకునేందుకు 'చౌపల్' నిర్వహించడంతోపాటు పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.కాగా, శనివారం జమ్మూలోని ఎంఏ స్టేడియంలో సీఆర్పీఎఫ్ 83వ రైజింగ్ డే పరేడ్‌ను నిర్వహించనున్నారు. ఈ వేడుకను ఢిల్లీ-ఎన్‌సీఆర్ వెలుపల నిర్వహించడం ఇదే తొలిసారి.

# సాయుధ దళాల తెర వెనుక శక్తి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలే..!

## (18 మార్చి 'ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ డే'సందర్భంగా)

దేశ రక్షణకు సుశిక్షితులైన సైనికులు ఎంత అవసరమో, దేశ భద్రత విషయంలో వారు వినియోగించే నాణ్యమైన అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పరికరాలు లాంటివి కూడా అతి ముఖ్యమని గమనించాలి. ఆయుధ సామాగ్రిని ఉత్పత్తి చేసే గురుతర బాధ్యతలను ప్రతిష్టాత్మక దేశ 'ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు' దాదాపు గత రెండున్నర శతాబ్దాలుగా చేపట్టి, సగర్వంగా నూతనోత్సాహంతో ముందుకు సాగుతోంది. 1775లో స్థాపించబడిన 'భారత ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు' కేంద్ర కార్యాలయమైన 'ఆయుధ భవన్', కలకత్తాలో ఉన్నది. ఈ బోర్డు పరిధిలోకి దేశవ్యాప్తంగా విస్తరించబడిన 41 ఆర్డినెన్స్ ఫాక్టరీలు, 9 శిక్షణ సంస్థలు, 3 ప్రాంతీయ మార్కెటింగ్ కేంద్రాలు, 5 ప్రాంతీయ భద్రత నియంత్రణ కేంద్రాలు విశిష్ట సేవలు అందిస్తున్నాయి. 18 మార్చి 1802 రోజున కలకత్తా సమీపాన 'కోసిపోర్' వద్ద ప్రారంభమైన భారత రక్షణ పరికరాల తయారీ కేంద్రం ప్రపంచంలోనే 37వ, ఆసియాలో 2వ, దేశంలో అతి పెద్ద పురాతన ప్రభుత్వరంగ పరిశ్రమలుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు నిలుస్తున్నాయి. వీటి ద్వారా అతి ముఖ్యమైన రక్షణరంగ పరికరాలు (ఆయుధాలు, విడిభాగాలు, రసాయనాలు, ఆర్టిలరీ, అమ్యునిషన్, రక్షణ పరికరాలు లాంటి) తయారు చేయబడుతున్నాయి. రక్షణశాఖలోని త్రివిధ దళాలైన ఆర్మీ, నావీ, వాయు సేనలకు అవసరమైన నాణ్యమైన మందుగుండు సామాగ్రి, ఆయుధ పరికరాలను తయారు చేసి సకాలంలో సరఫరా చేయడం జరుగుతుంది.

దేశ భద్రతలో త్రివిధ దళాలతో పాటు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు అందిస్తున్న సేవలను గుర్తు చేసుకునే సందర్భంగా ప్రతి ఏటా 18 మార్చిన 'ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ డే లేదా ఆయుధ సామాగ్రి ఉత్పత్తి పరిశ్రమ దినం' పాటించుట జరుగుతోంది. త్రివిధదళాలకు వెన్నెముకగా నిలిచిన నాలుగో బలగంగానే కాకుండా సాయుధ దళాలకు బలాన్ని చేకూర్చే ఆయుధ కేంద్రాలుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దేశ రక్షణ మంత్రిత్వశాఖలోని రక్షణ ఉత్పత్తుల విభాగం పరిధిలో పని చేసే ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల ద్వారా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, ఆయుధ విడిభాగాలు, రసాయనాలు, విస్ఫోటన పదార్థాలు, పారాచూట్లు, తోలు/వస్త్ర ఉత్పత్తులు, ఆయుధ పరిశోధనలు, పరీక్షల నిర్వహణ, అభివృద్ధి, మార్కెటింగ్, గ్రెనేడ్లు, మైన్స్, మిసైల్స్, రాకెట్ లాంచర్స్, మిలిటరీ వాహనాలు, ఎయిర్‌క్రాఫ్ట్ ఆయుధాలు, లాజిస్టిక్స్ లాంటి అనేక నాణ్యమైన భూతల, గగన, సముద్ర తల వ్యవస్థలకు సంబంధించిన ఉత్పత్తులను తయారు చేస్తున్నది. దేశ త్రివిధ దళాలకే కాకుండా 30కి పైగా దేశాలకు రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సేవలు వెలకట్టలేనివి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నడుస్తున్న ప్రభుత్వ రక్షణశాఖ సంస్థగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు అనాదిగా ఖ్యాతి గాంచింది.

18 మార్చి రోజున జరిగే 'ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ డే' వేదికగా బోర్డు ఉత్పత్తి చేసిన ఆయుధాలు, రక్షణ పరికరాలు, ఆర్టిల్లరీ, రైఫిల్స్, గన్స్, పారాచూట్లు లాంటివి ప్రదర్శించడంతో పాటుగా కవాతుల నిర్వహణ, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఆయుధ శ్రీ, ఆయుధ దేవి, ఆయుధ భూషన్, ఆయుధ రత్న లాంటి అవార్డులు కూడా అందిస్తారు. అసాధారణ సేవలు అందిస్తున్న 'సాయుధ దళాల తెర వెనుక బలీయశక్తి (ఫోర్స్ బిహైండ్ ఆర్మ్డ్ ఫోర్సెస్)'గా పేరు గడించిన ఆయుధ సామాగ్రి ఉత్పత్తి కేంద్రాలైన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు దేశ రక్షణ రంగానికే వెన్నెముకగా నిలుస్తున్నాయని మరువరాదు. 'ఫోర్త్ ఆర్మ్ ఆఫ్ డిఫెన్స్'గా పేరుగాంచిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు పరిధిలో 80,000లకు పైగా ఉద్యోగులు అవిశ్రాంత సేవలు అందిస్తున్నారు. దేశ రక్షణలో తెర వెనుక నిలిచి విశేష సేవలు అందిస్తున్న ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల కృషికి దేశ ప్రజలు గర్వపడుతూ, ఆయుధ నిర్మాతలను కృతజ్ఞతలను తెలియజేద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తో సమావేశమైన శ్రీ లంక ఆర్థిక మంత్రి శ్రీ బెసిల్ రాజపక్షె

న్యూఢిల్లీ, మార్చి 17:భారతదేశం లో ఆధికారిక యాత్ర కు విచ్చేసిన శ్రీ లంక ఆర్థిక మంత్రి శ్రీ బెసిల్ రాజపక్షె ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తో న్యూ ఢిల్లీ లో ఈ రోజు న సమావేశమయ్యారు.

ద్వైపాక్షిక ఆర్థిక సహకారాన్ని పెంపొందించు చేసుకోవడం కోసం రెండు దేశాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు పై ఆర్థిక మంత్రి శ్రీ రాజపక్షె ప్రధాన మంత్రి కి వివరించారు. శ్రీ లంక ఆర్థిక వ్యవస్థ కోసం భారతదేశం అందిస్తున్న సమర్థన కు గాను ఆయన తన ధన్యవాదాల ను తెలియజేశారు.

ప్రధాన మంత్రి భారతదేశం అనుసరిస్తున్న 'నేబర్ హుడ్ ఫస్ట్' విధానం మరియు ఎస్.ఎ.జి.ఎ.ఆర్ (సెక్యూరిటీ ఎండ్ గ్రోథ్ ఫార్ ఆల్ ఇన్ ద రీజన్) సిద్ధాంతం లో శ్రీ లంక పోషిస్తున్న కేంద్రీయ భూమిక ను గురించి మాట్లాడారు. స్నేహపూర్ణమైన శ్రీ లంక ప్రజానీకాని కి భారతదేశం సదా వెన్నంటి నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.

సాంస్కృతిక రంగం సహా, ఇరు దేశాల ప్రజల మధ్య గాఢతరం గా మారుతున్న సంబంధాలను గురించి ఆర్థిక మంత్రి శ్రీ బెసిల్ రాజపక్షె ప్రస్తావించారు. ప్రధాన మంత్రి బౌద్ధ మరియు రామాయణ పర్యటన సర్క్యూట్ లను గురించి సంయుక్తంగా ప్రచారం చేపడితే పర్యటకుల రాక పోక లు పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన - మంత్రి , మెప్మా, ఐకేపీ ఉద్యోగులు

న్యూఢిల్లీ, మార్చి 17:సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి.. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సమానంగా సెర్ప్, మెప్మా,ఐకేపీ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. అందుకుగాను నిర్మల్‌లో సీఎం చిత్రపటానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి రెడ్డి, మెప్మా ఉద్యోగులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు లక్షల 32 వేల ఉద్యోగాలను భర్తీ చేశారని, మరో 90 వేల ఉద్యోగాల సైతం భర్తీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న మెప్మా, ఐకేపీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సమానంగా వేతనాలు ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా మిగాతా ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తారన్నారు.

# హోలీ సంబరాల్లో జేసీ హల్ చల్.. అనుచరులతో స్టెప్పులేసిన ప్రభాకర్ రెడ్డి



అమరావతి, మార్చి 17:తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హోలీ సంబరాల్లో మునిగితేలారు. పలు పాటలకు స్టెప్పులేస్తూ తమ అనుచరులు ఊపు తీసుకొచ్చారు. ప్రభాకర్ రెడ్డి ఏది చేసిన సంచలనం గానే ఉంటుంది. మున్సిపల్ ఎన్నికల్లో ఒక తాడిపత్రి మున్సిపాలిటీ మాత్రమే తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. అప్పటి నుంచి తాడిపత్రి లోనే ఉన్న రెడ్డి మున్సిపాలిటీ పై ప్రత్యేక దృష్టి సారించారు. పాలనాపరంగా ప్రజల వద్దకు మరింత దగ్గర అయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు. తమ లోపాలను గుర్తించి వాటిని సర్దుకుంటూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా తాడిపత్రిలో తన ప్రభావాన్ని పెంచుకునేందుకు జేసీ ప్రభాకర్ రెడ్డి స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. హోలీ సందర్భంగా హల్ చల్ చేశారు. అందరితో కలిసి స్టెప్పులు వేశారు.


ఉదయసాహితి, హుస్నాబాద్

ఆహ్వానం

ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు శ్రీ దాస్యం సేనాధిపతి రచించిన



"దిక్సూచి" వచన కవిత్వ కరదీపిక

గ్రంథావిష్కరణ సభ



తేది:20-03-2022 ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటలకు
(గూగుల్ మీట్ వేదిక ద్వారా)

ముఖ్య అతిథి,ఆవిష్కర్త: శ్రీ భువనచంద్ర ప్రసిద్ధ సినీ గేయ రచయిత

అధ్యక్షులు: శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య, ఉదయసాహితి వ్యవస్థాపక అధ్యక్షులు

విశిష్ట అతిథులు:

శ్రీ జి.వి.శ్యాం ప్రసాద్ లాల్ — కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్
ఆచార్య కడారు వీరారెడ్డి — ప్రముఖ కవి, పూర్వ ఉపకులపతి, (శా .వి.)
శ్రీ బైస దేవదాసు — నేటినిజం సంపాదకులు
శ్రీ మౌనశ్రీ మల్లిక్ — ప్రముఖ సినీ గేయ రచయిత
శ్రీ గాజుల రవీందర్ — కార్యనిర్వాహక అధ్యక్షులు, సాహితీ గౌతమి,కరీంనగర్
శ్రీ వైరాగ్యం ప్రభాకర్ — అధ్యక్షులు, ఉదయసాహితి, కరీంనగర్

పుస్తక పరిచయం: శ్రీమతి ఎం. వెంకటలక్ష్మి ప్రముఖ కవయిత్రి

కృతి స్వీకర్తలు: శ్రీమతి పుష్పలత, శ్రీ యం.వి.నరసింహారెడ్డి దంపతులు

అందరూ ఆహ్వానితులే

google meet link

పత్తిపాటి రూపలత
ప్రతినిధి, ఉదయసాహితి


# మన పౌరులకు టీకామందును ఇప్పించేందుకు భారతదేశం కృషిలో ఈ రోజు ఒక ముఖ్యమైన రోజు-ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 17:మన పౌరుల కు టీకామందు ను ఇప్పించేందుకు భారతదేశం చేస్తున్న కృషి లో ఈ రోజు ఒక ముఖ్యమైన రోజు గా ఉంది అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. 12 ఏళ్ళ మొదలుకొని 14 ఏళ్ళ వయస్సు వారు మరియు 60 ఏళ్ళ పైబడిన వారంతా టీకామందు ను ఇప్పించుకోవాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు.

"మన పౌరుల కు టీకామందు ను ఇప్పించడం కోసం భారతదేశం చేస్తున్న కృషి లో ఈ రోజు ఒక ముఖ్యమైన రోజుగా ఉంది. ఇక మీదట, 12 ఏళ్ళ వయస్సు మొదలుకొని 14 ఏళ్ళ వయస్సు ఉన్న వారు మరియు టీకామందు ను వేయించుకోవడానికి, 60 ఏళ్ళ పైబడిన వయస్సు వారంతా ప్రికాశన్ డోజుల ను తీసుకోవడాని కి అర్హులు. ఈ వయోవర్గాలకు చెందిన వారు అందరు టీకామందు ను ఇప్పించుకోవాలి అంటూ నేను విజ్ఞప్తి చేస్తున్నాను.'

"యావత్తు భూ గ్రహం సంరక్షణ కు సంబంధించి భారతదేశం యొక్క సర్వత్ర కు అనుగుణం గా మనం వేక్సీన్ మైత్రి కు అనుగుణం గా అనేక దేశాల కు టీకా మందు ను పంపించాం. భారతదేశం యొక్క వేక్సినేశన్ ప్రయాస లు కోవిడ్-19 కి వ్యతిరేకం గా ప్రపంచం జరుపుతున్న యుద్ధాన్ని శక్తివంతం గా మార్చివేసినందుకు నేను సంతోషిస్తున్నాను."

"ప్రస్తుతం, భారతదేశం లో 'మేడ్ ఇన్ ఇండియా' వేక్సీన్ లు అనేకం ఉన్నాయి. సముచితమైనటువంటి మదింపు ప్రక్రియ ను చేపట్టిన తరువాత ఇతర టీకామందుల కు కూడాను ఆమోదాన్ని మంజూరు చేశాం. ఈ ప్రాణాంతక మహమ్మారి తో పోరాడడం లో మనం ఎంతో మెరుగైనటువంటి స్థితి లో ఉన్నాం. అదే కాలం లో, కోవిడ్ కు సంబంధించిన ముందు జాగ్రత చర్యల ను అన్నిటి ని మనం తప్పక అనుసరించాలి" అని పేర్కొన్నారు.

# వస్తుసేవల్లో భారతదేశాన్ని అగ్రగామిగా నిలపండి...

న్యూఢిల్లీ, మార్చి 17:వినియోగదారుడి ప్రయోజనాన్ని పరిరక్షించి, ఉన్నత నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉత్పాదనలను ప్రోత్సహించేందుకు సంబంధిత చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని, అయితే చట్టంలోని నిబంధనలను చిన్న, చిన్న వ్యాపారులపై వేధింపులకోసం వాడరాదని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, జవుళి, వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా "సక్రమ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ" అనే అంశంపై ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. చిన్న వ్యాపారుల స్థితి గతుల గురించి ఆయన తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు: "చట్టం పేరిట చిన్న వ్యాపారులను వేధించే పనులకు ఇకపై స్వస్తి చెప్పవలసిన అవసరం ఉంది." అని ఆయన అన్నారు.

కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్రమంత్రి గోయల్ మాట్లాడుతూ, వేధింపులకు స్వస్తి చెప్పాల్సిన అవసరాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. తూనికలు, కొలతల చట్టంలోని కొన్ని నిబంధనలను నేరాలకు ఉపయోగించుకోవడానికి వీలులేకుండా చేయాలని అన్నారు. వినియోగదారుల ప్రయోజనాలు, హక్కుల రక్షణకు వివిధ అధికారులు తీసుకున్న చర్యలు అభినందనీయమని ఆయన అన్నారు. సులభతర వాణిజ్య నిర్వహణ, వినియోగదారుల రక్షణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని భాగస్వామ్య వర్గాలన్నీ తగిన విధంగా వ్యవహించాలని ఆయన సూచించారు.

కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖల సహాయమంత్రి అశ్వినీ కుమార్ చౌబే, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖల సహాయమంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి, జాతీయ వినియోగ దారుల వ్యవహారాల వివాద పరిష్కార కమిషన్ (ఎన్.సి.డి.ఆర్.సి.) అధ్యక్షుడు జస్టిస్ ఆర్.కె. అగర్వాల్, ఇన్ఫోసిస్ సంస్థ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నందన్ నీలేకనీ, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు..

కార్యక్రమంలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, 2009వ సంవత్సరపు తూనికల, కొలతల చట్టంలోని వివిధ సెక్షన్ల కింద దాదాపు 90,000మందిపై తొలి నేరం కింద కేసులు నమోదైనట్టు, వాటిల్లో 90శాతం కేసులు చట్టంలోని 33, 36, 36(1) సెక్షన్ల కిందనే నమోదైనట్టు ఆయన చెప్పారు. ప్రమాణబద్ధంగా నిర్ధారించని తూనికలను వాడినందుకు, తక్కువ ప్రమాణాల ఉత్పాదనలను అమ్మినందుకు, తగిన ప్రమాణాల తూనికలు, కొలతలను వాడనందుకు ఈ కేసులను నమోదు చేసినట్టు ఆయన చెప్పారు. తూనికలు, కొలతలకు సంబంధించి ఒక్క సంవత్సర కాలంలో తొలిసారి నేరానికి పాల్పడిన వారి సమాచారాన్ని ఆయన సభలో పేర్కొన్నారు. ఈ విషయంలో రెండవ సారి నేరానికి పాల్పడినట్టుగా కేసులు నమోదైన పక్షంలో తూనికలు, కొలతల చట్టం కింద వారికి కారాగార శిక్ష పడుతుందని చెప్పారు. 2018-19 సవంత్సరంలో తొలి నేరం కింద 89,724 కేసులు నమోదు కాగా, రెండవ నేరం కింద 11కేసులు మాత్రమే నమోదయ్యాయని అన్నారు. 2019-20వ సంవత్సరంలో తొలినేరం కేసులు 91,818 నమోదు కాగా, రెండవ నేరం కింద 2 కేసులు మాత్రమే నమోదైనట్టు తెలిపారు. 2020-21వ సంవత్సరంలో తొలి నేరం కింద 84,824 కేసులు నమోదు కాగా, రెండవ నేరం కింద అసలు కేసులే నమోదు కాలేదన్నారు.

"పెద్ద సంఖ్యలో తొలినేరం కేసులు నమోదు కావడం, రెండవ నేరం కేసులు అసలు నమోదు కాకపోవడంపై మనమంతా ఆత్మశోధన చేసుకోవాలి. చట్టం దుర్వినియోగం ద్వారా చిన్న చిన్న వ్యాపారులు వేధింపులకు గురికాకుండా చూడటం చాలా అవసరం" అని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే ఏడాది వినియోగదారుల హక్కుల దినోత్సవం నాటికల్లా, తూనికలు, కొలతల చట్టంలోని కొన్ని నిబంధనలు నేరమయం కాకుండా నివారించేందుకు తుది చర్యలు తీసుకోగలమని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

భాగస్వామ్య వర్గాలవారంతా ఈ అంశంపై చర్చించాలన్నారు.ప్రజలను తప్పుదారి పట్టించే రీతిలో ఉన్న వాణిజ్య ప్రకటనలపై వినియోగదారుల వ్యవహారాల శాఖ చర్యలు తీసుకున్న అనేక సందర్భాలను కేంద్రమంత్రి గోయెల్ ప్రస్తావించారు. తామే ప్రపంచంలో నెంబర్ వన్ అంటూ ప్రకటించుకున్న ఒక టూత్ పేస్ట్ కంపెనీపై చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. తమ సరకుల నిల్వలన్నీ చిటికెలోనే విక్రయించినట్టు చెప్పుకున్న మరో కంపెనీపై కూడా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. "ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన ఉత్పాదనలకోసం క్రియాశీలక వినియోగదారులనుంచి ఎదురయ్యే డిమాండును బట్టి వినియోగదారులకు ఉన్న శక్తి ఏమిటో తెలుసుకోవచ్చు. తద్వారా భారతీయ కంపెనీలు కూడా మరింత మెరుగ్గా పనిచేసేందుకు అవకాశం ఉంటుంది." అని ఆయన అన్నారు. ఈ రోజు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవమని, హక్కులతో బాటుగా, అధికారుల, వినియోగదారుల బాధ్యతలను గూడా గుర్తుంచుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు. "వినియోగదారులకోసం, కోర్టులు వర్చువల్ పద్ధతిలో విచారణ సదుపాయాన్ని కల్పించాలని నేను సూచించాను." అని పీయూష్ గోయల్ అన్నారు.సరకుల నాణ్యతను ప్రమాణబద్ధం చేసేందుకు భారతీయ ప్రమాణాల సంస్థ (బి.ఐ.ఎస్.) చేస్తున్న కృషిని కూడా ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రమాణాలను నిర్ధారించే హాల్ మార్కింగ్ ప్రక్రియ ద్వారా వినియోగదారులకు నాణ్యత, స్వచ్ఛత, పారదర్శకతపై దీర్ఘకాలం హక్కు లభిస్తుందని ఆయన అన్నారు. 2021వ సంవత్సరం డిసెంబరు నెల వరకూ, లక్షా 30వేలమందికి పైగా ఆభరణాల వర్తకులు బి.ఐ.ఎస్. రిజిస్ట్రేషన్ పొందారని, తద్వారా, బంగారు హాల్ మార్కు కలిగిన ఆభరణాలను విక్రయించేందుకు వారికి అనుమతి లభించిందని అన్నారు బి.ఐ.ఎస్. గుర్తింపు ఉన్న హాల్ మార్కింగ్ కేంద్రాలు దేశవ్యాప్తంగా 987కు పైగానే ఉన్నాయని గోయెల్ అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్' సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ, పారిశ్రామిక సంఘాలూ, ఇతర భాగస్వామ్యవర్గాలవారూ పనిచేయాలని ఆయన సూచించారు. నిఖార్సయిన వాణిజ్య అవకాశాలు కల్పించడానికి, చట్టవిరుద్ధమైన వాణిజ్య కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవడానికి మధ్య సమతూకం పాటించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారుల హక్కులను దెబ్బతీసే చర్యలను నివారించాలన్నారు. వాణిజ్య వ్యవస్థ కొత్త విధాన నిర్ణయాలకు మద్దతుఇచ్చేదిగా, వినియోగదారులకు మరింత రక్షణ కల్పించేందిగా ఉండాలని అన్నారు. వాణిజ్యాభివృద్ధికీ, అలాగే వినియోగదారుల రక్షణకు తగిన సంపూర్ణ సానుకూల వాతావరణాన్ని సృష్టించేందుకు భాగస్వామ్య వర్గాలన్నీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని సూచించారు.

వినియోగదారులంతా మరింత అవగాహనతో ఉండాలని, నాణ్యతా ప్రమాణాలతో కూడిన సరుకులను డిమాండ్ చేస్తూ, తద్వారా ఉన్నత స్థాయి ప్రమాణాల ఉత్పాదనలను, సేవలందించేలా భారతదేశాన్ని తీర్చిదిద్దాలని కేంద్రమంత్రి గోయల్ సూచించారు.

వినియోగదారుల ఫిర్యాదులను ఆన్ లైన్ ద్వారా దాఖలు చేసేందుకు అవకాశం కల్పించే ఈ-దాఖిల్ (వ-టజీజీనిప్త్రతిశ్రీ) పోర్టల్ సాధించిన ప్రగతి అభినందనీయమని కేంద్రమంత్రి అన్నారు. అన్ని కేసుల్లో వర్చువల్ విచారణకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. 'ఆలస్యంగా అందిన న్యాయం, అన్యాయంతో సమానం' అని పేర్కొంటూ, రాష్ట్రస్థాయి, జిల్లాల స్థాయి వినియోగదారుల వ్యవహారాల కమిషన్లలో ఎక్కువ ఉద్యోగాలు ఖాళీగా ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని అన్నారు. సాధ్యమైనంత త్వరగా ఖాళీలను భర్తీ చేయాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

ముఖ్యఅతిథి నందన్ నీలేకనీ వర్చువల్ పద్ధతిలో ఈ నాటి కార్యక్రమానికి సహాజరయ్యారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, మారుతున్న డిజిటల్ వేదికలకు అనుగుణంగా మనం కూడా మారవలసిన అవసరం ఉందన్నారు. డిజిటల్ ప్రొటోకాల్స్ ఎప్పటికప్పుడు పెరుగుతున్న నేపథ్యంలో, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో మరింత సంక్లిష్టమైన పద్ధతులకు అందరూ సన్నద్ధం కావాలని ఆయన సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం మరింత సంపూర్ణ స్థాయిలో కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో కృత్రిమ మేధో పరిజ్ఞానం, స్పీచ్ టు స్పీచ్, స్పీచ్ టు టెక్స్ట్, టెక్స్ట్ టు స్పీచ్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, వినియోగదారుల వివాదాల పరిష్కార యంత్రాంగాన్ని తదుగుణంగా పునర్ నిర్మించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆన్ లైన్ ద్వారా వివాదాలను పరిష్కరించే యంత్రాంగాన్ని బహుళ భాషల ఫార్మాట్.లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఇపుడు జరుగుతున్న డిజిటల్ లావాదేవీల్లో అనేక మంది వ్యక్తుల ప్రమేయం ఉంటోందని, అలాంటి వివాదాల పరిష్కారానికి కూడా బహుళ వ్యక్తుల ప్రమేయమే అవసరమవుతుందని ఆయన అన్నారు. అభివృద్ధి, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వేగం గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో లేదని, అందువల్ల వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో భారతదేశం కొత్త యుగానికి నాంది పలకాలని, వినియోగదారుల వివాద పరిష్కారం ప్రతి భారతీయుడికీ సులభంగా అందుబాటులో ఉండాలని నీలేకనీ అన్నారు. ఈ కార్యక్రమంలో, కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి ప్రధానోపన్యాసం చేశారు. డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం, వాణిజ్య నమూనాల కారణంగా, పేదల వద్దకు చేరువయ్యే మన సామర్థ్యాలు పూర్తిగా మారిపోతున్నాయని, ఇంటింటికీ ఆర్థిక సేవలు ప్రత్యేకంగా మారుతున్నాయని అన్నారు. మరింత ఆర్థిక సమ్మిళిత వ్యవస్థకోసం ప్రభుత్వం ఎల్లపుడూ ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. 2017 మార్చినుంచి 2021 మార్చి నెల వరకూ ఆర్థిక సమ్మిళిత వ్యవస్థలో 24శాతం మెరుగుదల నమోదైందని, 2022 ఫిబ్రవరి నాటికి దేశంలో 8బిలియన్ల మేర యు.పి.ఐ. పద్ధతిలో లావాదేవీలు జరిగాయని అన్నారు. కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో వివిధ రూపాల్లో సహాయం అందుకున్న 42.8కోట్ల మంది లబ్ధిదారులకు చెల్లింపులు కూడా యు.పి.ఐ. పద్ధతిలోనే జరిగాయని అన్నారు. వినియోగదారుల ప్రయోజనాల కోసం డిజిటల్ ఫైనాన్స్ వ్యవస్థను మరింత బలోపేతంగా, సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ఉమ్మడిగా కృషి జరగాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

మరో సహాయమంత్రి అశ్వినీ కుమార్ చౌబే మాట్లాడుతూ, వినియోగదారుల రక్షణకు, సాధికారతకు ప్రాధాన్యం ఇచ్చేందుకు సృజనాత్మక నియంత్రణ చర్యలు, డిజిటల్ ఫైనాన్సియల్ సేవలు, ఉత్పాదనలను చేపట్టవలసి ఉందని అన్నారు.


డిజిటల్ ఫైనాన్స్ వ్యవస్థ, వినియోగదారులకు మరింత అందుబాటుయోగ్యంగా సేవలందించగలదని, వైరస్ మహమ్మారి ప్రబలిన సమయంలో వాణిజ్యం క్రియాశీలంగా ఉండేందుకు ఇది ఎంతగానో తోడ్పడిందని అన్నారు

. అయితే, వినియోగదారుల విశ్వాసాన్ని ప్రభావితం చేయగలిగే కొత్తతరహా ముప్పులను, ఆర్థిక మార్కెట్లను అస్థిరపరిచే పరిణామాలను వినియోగదారులకు పరిచయం చేసిందని అన్నారు.

ఈ నేపథ్యంలో, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ విస్తరణలో వినియోగదార్లకు మరింత మెరుగైన రక్షణ కల్పించేందుకు వ్యూహాత్మక నియంత్రణ, సకాలంలో జోక్యం తగిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు.

కాగా, 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకల్లో భాగంగా కేంద్ర వినియోగదారుల వ్యవహాాల శాఖ నిర్వహించిన వర్చువల్ ఎగ్జిబిషన్.ను సహాయమంత్రులు సాధ్వీ నిరంజన్ జ్యోతి, అశ్వినీ కుమార్ చౌబే లాంఛనంగా ప్రారంభించారు.

# అన్నంత పనిచేసిన పంజాబ్ కొత్త సీఎం తొలి సంతకం ఆ ఫైలు పైనే



న్యూఢిల్లీ, మార్చి 17:పంజాబ్ సీఎంగా ఆప్ నేత భగవంత్ మాన్ పదవీ బాధ్యతలు చేపట్టిన మరునాడే ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. అవినీతిపై పంజాబ్ ప్రజలు సులువుగా ఫిర్యాదు చేసే దిశగా మాన్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై అవినీతిపై వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసేలా మాన్ ఓ సరికొత్త విధానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గురువారం ప్రకటించారు. అమర వీరుల దినోత్సవమైన ఈ నెల 23 నుంచి ఈ కొత్త విధానం అమలులోకి రానున్నట్లుగా ఆయన ప్రకటించారు..అవినీతి రహిత పాలనే లక్ష్యంగా రాజకీయ రణరంగంలోకి దిగిన సామాన్యుల పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తన లక్ష్య సాధనలో దూసుకుపోతోంది. ఆదిలోనే ఢిల్లీలో పాలనా పగ్గాలను చేపట్టిన ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. ఢిల్లీలో సుపరిపాలనతో ఆ రాష్ట్రాన్ని అప్పులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దారు. తాజాగా పంజాబ్‌లో పాలనా పగ్గాలు చేపట్టిన ఆ పార్టీ తనదైన శైలి కొత్త నిర్ణయాలతో ముందుకు సాగుతోంది.

# వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

హైదరాబాద్, మార్చి 17:: పెండింగ్ చలాన్ల చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోన్న నేపథ్యంలో వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాచకొండ పోలీసు కమిషనర్ మహేశ్ భగవత్ కోరారు. రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 14,11,625 చలాన్ల ద్వారా రూ. 13.69 కోట్లు చెల్లించినట్లు సీపీ పేర్కొన్నారు.

పెండింగ్ చలాన్ల చెల్లింపు ప్రక్రియ ఈ నెల చివరి వరకు కొనసాగుతోందని తెలిపారు. ఆ తర్వాత చలాన్ల చెల్లింపులపై రాయితీ కల్పించే అవకాశం లేదని సీపీ మహేశ్ భగవత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో 6 కోట్ల పెండింగ్ చలాన్లకు చెల్లించాల్సిన మొత్తం రూ. 1,750 కోట్లు. అయితే రూ. 500 కోట్ల వరకు జమ కావొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

# సౌత్ ఎల్మ్ ఇన్వెస్ట్‌మెంట్స్ బి.వి ద్వారా మైక్రో లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలుకు సీసీఐ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 17:సౌత్ ఎల్మ్ ఇన్వెస్ట్‌మెంట్స్ బి.వి ద్వారా మైక్రో లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆమోదం తెలిపింది. ప్రతిపాదిత కలయిక మైక్రో లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ (మైక్రో లైఫ్/ టార్గెట్)లో సౌత్ ఎల్మ్ ఇన్వెస్ట్‌మెంట్స్ బి.వి. (ఎస్ఈఐ/ అక్వైరర్) ద్వారా ప్రతిపాదిత మైనారిటీ వాటా కొనుగోలుకు సంబంధించినది. ఎస్ఈఐ అనేది నెదర్లాండ్స్ చట్టాల ప్రకారం పొందుపరచబడిన పెట్టుబడి హోల్డింగ్ కంపెనీ. ఎస్ఈఐ యొక్క వాటాదారులు వార్‌బర్గ్ పింకస్ ఎల్ఎల్‌సీ ద్వారా నిర్వహించబడే నిర్దిష్ట ప్రైవేట్ ఈక్విటీ ఫండ్‌లు. టార్గెట్ అనేది భారతదేశంలో విలీనం చేయబడిన ఒక సంస్థ,

ఇది ప్రాథమికంగా భారతదేశంలో అనుబంధ సంస్థలతో పాటు క్రింది వ్యాపార కార్యకలాపాలలో నిమగ్నమై ఉంది:

స్టెంట్‌లు, పెర్క్యుటేనియస్ ట్రాన్స్‌లూమినల్ కరోనరీ యాంజియోప్లాస్టీ కాథెటర్‌లు, గుండె కవాటాలు, ఆర్థోపెడిక్ ఇంప్లాంట్లు వంటి వివిధ వర్గాలలో (జీ) వైద్య పరికరాల తయారీ మరియు అమ్మకం , మరియు ఎండో-సర్జరీ ఉత్పత్తులు (సూచర్లు, స్టెప్లర్లు, మెష్‌లు మరియు గర్భాశయంలోని పరికరాలు వంటివి); (బి) ఇన్-విట్రో డయాగ్నోస్టిక్స్ ఎనలైజర్స్ మరియు రియాజెంట్స్; మరియు (సి) భారతదేశంలో కోవిడ్ స్వీయ-పరీక్ష కిట్‌లు మరియు ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్‌ల వంటి ఉత్పత్తులపై కౌంటర్ (ఓటీసీ) ఉత్పత్తులను తయారు చేస్తోంది. టార్గెట్ (దాని అనుబంధ సంస్థల ద్వారా) ఆసుపత్రులకు నిర్దిష్ట ప్రత్యేక వైద్య పరికరాల (సర్జికల్ రోబోట్‌లు మరియు అల్ట్రాసోనిక్ ఎనర్జీ పరికరాలు వంటివి) బీ2సీ విక్రయంలో నిమగ్నమై ఉంది. ఇన్-విట్రో డయాగ్నస్టిక్, ఆర్థోపెడిక్, ఎండో-సర్జరీ కోసం పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్‌డీ) సౌకర్యాలను కలిగి ఉంది. హృదయనాళ పరిష్కారాల విభాగంలోనూ కార్యకలాపాలను కలిగి ఉంది. సీసీఐ యొక్క వివరణాత్మక ఆర్డర్ వెలువడాల్సి ఉంది.

# ఫ్యూచర్ జెనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో ఈక్విటీ వాటాకు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 17:ఫ్యూచర్ జెనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో జెనరాలి పార్టిసిపేషన్స్ నెదర్లాండ్స్ ఎన్.వీ ద్వారా ఈక్విటీ వాటాను కొనుగోలు చేయడాన్ని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆమోదం తెలిపింది. జెనరాలి పార్టిసిపేషన్స్ నెదర్లాండ్స్ ఎన్.వీ. (జీపీఎన్ / అక్వైరర్) అనేది జెనరాలి గ్రూప్ ఆఫ్ కంపెనీల యొక్క అంతిమ మాతృ సంస్థ అయిన అసిక్యురాజియోనీ జెనరలీ ఎస్.పి.ఏ ("జనరలీ గ్రూప్") యొక్క పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ. జెనరాలి గ్రూప్ అనేది గ్లోబల్ ఇన్సూరెన్స్ ప్రొవైడర్ మరియు ఎఫ్‌జీఐఐసీ ద్వారా భారతదేశంలో సాధారణ బీమా పరిశ్రమలో ఉంది. ఫ్యూచర్ జెనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్‌జీఐఐసీ / టార్గెట్) అనేది భారతదేశంలో జీవన బీమేతర లేదా సాధారణ బీమా సేవలను అందించడంలో నిమగ్నమై ఉన్న సాధారణ బీమా సంస్థ. ప్రతిపాదిత కలయిక ఎఫ్‌జీఐఐసీ యొక్క ప్రస్తుత వాటాదారు అయిన జీపీఎన్ ద్వారా ఎఫ్‌జీఐఐసీ యొక్క వాటాల కొనుగోలుకు సంబంధించినది. జీపీఎన్ సుమారుగా పొందాలని ప్రతిపాదించింది. ఎఫ్‌జీఐఐసీ యొక్క ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో 25% ఫ్యూచర్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కలిగి ఉంది, దీని ప్రకారం ఎఫ్‌జీఐఐసీ లో జీపీఎన్ యొక్క మొత్తం (ప్రత్యక్ష మరియు పరోక్ష) వాటా 49% నుండి సుమారుగా 74 శాతానికి పెరుగనుంది. ఈ వ్యవహారానికి సంబంధించిన యొక్క వివరణాత్మక ఆర్డర్ వెలువడాల్సి ఉంది.

# హైవేలపై ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ

న్యూఢిల్లీ, మార్చి 17:మోటారు వాహనాలు (సవరణ) చట్టం, 2019లోని ( మోటారు వాహనాల చట్టం , 1988లోని సెక్షన్ 136ఎ) అయిన సెక్షన్ 47ను 12 జులై, 2021న విడుదల చేసిన నోటిఫికేషన్ ఎస్ఓ 2806(ఇ)ని 15 జులై 2021 నుంచి అమలులోకి తెచ్చింది. ఒక మిలియన్ కన్నా ఎక్కువ జనాభా ఉన్న ప్రధాన నగరాలలో కీలకమైన జంక్షన్లు, అత్యంత రద్దీ, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న జాతీయ హైవేలు, రాష్ట్ర హైవేలపై తగిన ఎలక్ట్రానిక్ పరికరాలను అమర్చేలా రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా చూడాలని, ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ, రహదారుల భద్రత అమలుకు 11 ఆగస్టు 2021న విడెదల చేసిన 575(ఇ) జీఎస్ఆర్ నోటిఫికేషన్ నిర్దేశిస్తుంది.

అత్యధికంగా రద్దీ ఉండే కారిడార్ల కోసం ఉద్దేశించిన అత్యాధునిక ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ (ఎటిఎంఎంఎస్) లో సిసిటివి/ పాన్ టిల్ట్ జూమ్ (పిటిజెడ్) కెమెరాలు, వివిధ సందేశాత్మక సంకేతాలు, వాస్తవంగా వాహనం నడపవలసిన వేగాన్ని చూపే వ్యవస్థలు, ట్రాఫిక్‌ను లెక్కించే - వర్గీకరించే యాంత్రిక వ్యవస్థ, వీడియో ద్వారా ఘటనను గుర్తించే వ్యవస్థల ఏర్పాటుకు అవకాశం కల్పించారు. దీని ద్వారా హైవేల పై జరిగే ఘటనలను వేగవంతంగా గుర్తించడమే కాక, వాటిని ప్రభావవంతంగా పర్యవేక్షించవచ్చు. రాయితీదారు పరిధిలో భాగంగా నెలవారీ పురోగతి వీడియో రికార్డింగ్ నిబంధనను జోడించడం జరిగింది. అంతేకాకుండా, రాయితీదారు పనిని అంచనా వేసేందుకు, పర్యవేక్షించే కన్సల్టెంట్ల సూచనా నియమాలు (టిఓఆర్) ప్రకారం నెట్ వర్క్ సర్వే వాహనం (ఎన్ఎస్‌వి), లేజర్ ప్రొఫైలోమీటర్, ఫాలింగ్ వెయిట్ రిఫ్లెక్టోమీటర్ (ఎఫ్ డబ్ల్యుడి), మొబైల్ బ్రిడ్జ్ ఇనస్పెక్షన్ యూనిట్ (ఎంబిఐయు), రెట్రో రిఫ్లెక్టోమీటర్ తప్పనిసరి. జాతీయ హైవేలపై జరిగే ప్రమాదాల మొత్తం సంఖ్య, ఈ ప్రమాదాలలో మరణించిన, గాయపడిన వారి డాటాను, ఈ విషయంలో పోలీసులు ఇచ్చిన డాటా ఆధారంగా మంత్రిత్వ శాఖ సంకలనం చేసింది. ఈ సమాచారాన్నికేంద్ర రహదారుల రవాణా, హైవేల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ రాజ్యసభకు లిఖిత పూర్వకంగా సమర్పించిన జవాబులో వెల్లడించారు.

# 2020-21 ఆర్థిక సంవత్సరం వరకు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీల స్పెషల్ డ్రైవ్

న్యూఢిల్లీ, మార్చి 17: 2020-21 ఆర్థిక సంవత్సరం వరకు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీల ద్వారా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లలో 3,82,875 పైగా కంపెనీలు రద్దు చేయబడినవి. కంపెనీల చట్టం 248(1) చట్టం కింద వీటిని రద్దు చేయడమైనది. ఈ విషయాన్ని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ రావు ఇంద్రజిత్ సింగ్ ఈరోజు రాజ్యసభకు ఇచ్చిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. ఇంకా దీనిపై వివరణనిస్తూ కంపెనీల చట్టం, 2013 (చట్టం)లో "షెల్ కంపెనీ" (డొల్ల కంపెనీ)అనే పదానికి ఎలాంటి నిర్వచనం లేదని మంత్రి పేర్కొన్నారు. ఇది సాధారణంగా యాక్టివ్ వ్యాపార కార్యకలాపాలు లేకపోవడం లేదా ముఖ్యమైన ఆస్తులు లేని కంపెనీని సూచిస్తుంది, కొన్ని సందర్భాల్లో ఇది పన్ను ఎగవేత, మనీలాండరింగ్, యాజమాన్యాన్ని మరుగుపరచడం, బినామీ ఆస్తులు మొదలైన చట్టవిరుద్ధ ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతుంది. "షెల్ కంపెనీల" సమస్యను పరిశీలించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ అనుమానిత షెల్ కంపెనీల గుర్తింపు కోసం కొన్ని రెడ్ ఫ్లాగ్ సూచికలను హెచ్చరికలుగా ఉపయోగించాలని సిఫార్సు చేసింది. కంపెనీల చట్టంలోని సెక్షన్ 248 (1)లోని నిబంధనలను అమలు చేయడం ద్వారా కంపెనీలను గుర్తించడం మరియు రద్దు చేయడం కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్‌లను చేపట్టిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దీనిని గురించి మంత్రి మరిన్ని వివరాలను అందజేస్తూ కంపెనీల రిజిస్టర్‌లోని న్యాయ ప్రక్రియను అనుసరించి రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్ఓసీ) గణన ఆర్థిక సంవత్సరానికి ముందు రెండు సంవత్సరాల పాటు సదరు కంపెనీలు ఎలాంటి వ్యాపారం లేదా ఇతరత్రా కార్యకలాపాలను నిర్వహించడం లేదని విశ్వసించడానికి సహేతుకమైన కారణం లభించినపుడు కంపెనీలను ఆర్ఓసీ రద్దు చేసినట్టుగా మంత్రి పేర్కొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలి.....!

**-కొండాపూర్ మండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ రాజర్షి షా.**



సంగారెడ్డి, మార్చి,17 (నేటినిజం ప్రతినిధి):ఉపాధి హామీ పథకంలో ప్రతి పేద కుటుంబానికి వందరోజుల పని కల్పించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులకు సూచించారు.

బుధవారం కలెక్టర్ హనుమంతరావు అదనపు కలెక్టర్ రాజర్షి షా తో కలిసి కొండాపూర్ మండలం లోని పలు గ్రామాల్లో పర్యటించి ఉపాధి హామీలో చేపట్టిన వివిధ పనులను, నర్సరీ, పల్లె ప్రకృతి వనం ను పరిశీలించారు.

గొల్లపల్లి ,మల్కాపూర్ ,మాచునూరు, అలియాబాద్, తొగట పల్లి గ్రామాలలో ఉపాధి హామీ కింద జరుగుతున్న నీటి కాలువలు, నీటి కుంటలు, మట్టి రోడ్డు వేయడం, కందకాలు తవ్వడం, తదితర పనులను పరిశీలించారు. అదేవిధంగా అలియాబాద్ లో పల్లె ప్రకృతి వనాన్ని, పెద్ద గోపులారం లో నర్సరీని పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ లో ప్రతి పేద కుటుంబానికి వంద రోజులు పని కల్పించి పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించాలన్నారు. ఉపాధి హామీ లో చేపట్టిన పనులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని తెలిపారు. ఉపాధి హామీలో చేస్తున్న పనులు నాణ్యత గా ఉండాలన్నారు.

ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న కూలీలతో కలెక్టర్ మాట్లాడారు. ఉపాధి హామీ పనుల తో ఏ విధంగా లాభం ఉంటుంది, పనులు బాగా చేస్తున్నారా, రోజు ఎంత కూలీ వస్తుంది? సరిగ్గా కూలీ ఎప్పటికప్పుడు అందుతుందా? పని ప్రదేశాల్లో అన్ని వసతులు ఉంటున్నాయా, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని వివరాలను ఆరా తీశారు. పనులు పూర్తిస్థాయిలో చేస్తున్నారా, రోజు పూర్తి కూలీ వచ్చేలా పనులు చేయాలని వారికి సూచించారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమైనందున ఉదయం తొందరగా వచ్చి పనులు పూర్తి చేసుకుని వెల్లాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం పెద్ద గోపులారం నర్సరీని పరిశీలించి, మొలకెత్తని బ్యాగులలో కొత్త విత్తనాలు పెట్టాలని, రాబోయే 15 రోజుల్లో అన్ని మొలకెత్తేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్, పంచాయతీ సెక్రటరీకి సూచించారు. రాబోయే హరితహారానికి నర్సరీ లో మొక్కలు పూర్తి స్థాయిలో ఉండేలా సంసిద్ధం చేయాలని ఆదేశించారు.

అలియాబాద్ గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని చూసిన కలెక్టర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పల్లె ప్రకృతి వనం పెద్ద పెద్ద చెట్లతో పచ్చదనంతో అడవిని స్ఫురింప చేస్తుందని వన సేవకుని, సర్పంచ్ ను అభినందించారు. వన సేవకునికి శాలువా కప్పి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, డి ఆర్ డి ఓ పిడి శ్రీనివాస రావు, అడిషనల్ పిడి జయదేవ్, ఎంపీడీఓ జయలక్ష్మి, ఎం పి ఓ , గ్రామ సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పల్లి ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం : ఆర్డీవోకు ఫిర్యాదు



వరంగల్, మార్చి 17:జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని గుంటూరు పల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ పాలేపు రాంబాబు పై గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఐదుగురు గురువారం భూపాలపల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ఉపసర్పంచ్ రాంబాబు గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనుల్లో సహకరించడం లేదని గ్రామ వార్డు సభ్యులు శ్రీలత, వెంకయమ్మ శ్రీనివాస రావు, భారతి, కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ పై అవిశ్వాస తీర్మాన పత్రం అందజేశారు. దీంతో ఆర్డీవో త్వరలో అవిశ్వాస తీర్మానానికి ఒక తేదీ నిర్ణయించి తెలియజేస్తామని తెలిపారని వారు పేర్కొన్నారు.

# మేం కడుతున్నవి ఇళ్లు కాదు - ఊర్లు - సీఎం జగన్

అమరావతి, మార్చి 17:పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం కోసం మహాయజ్ఞం చేశామన్నారు సీఎం జగన్. పేదలకు 25వేల కోట్ల విలువైన భూములు ఇచ్చామన్నారు. 30లక్షల,76వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చామని తెలిపారు. కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు.. అమలు చేశామన్నారు. ఇళ్లు కాదు ఏకంగా ఊళ్లనే నిర్మిస్తున్నామని తెలిపారు సీఎం. ఏకంగా 17వేల కాలనీలు నిర్మిస్తున్నామన్నారు జగన్. ఈ కాలనీల్లో సదుపాయాల కల్పన కోసం ఏకంగా రూ.32,909కోట్లు ఖర్చు చేస్తాం అన్నారు. పేదల ఇళ్లకు తక్కువ ధరకే సిమెంట్, స్టీల్, 20టన్నుల ఇసుకను ఉచితంగా ఇస్తున్నామన్నారు.

# హోలీ సందర్భంగా ఆంక్షలు.. రెండు రోజులు వైన్ షాపులు బంద్

హైదరాబాద్, మార్చి 17: హోలీ (ఊనీశ్రీతి) సందర్భంగా హైదరాబాద్ నగరంలో పోలీసులు ఆంక్షలు విధించారు. రాజధానిలో బహిరంగ ప్రదేశాల్లో హోలీ వేడుకలు నిర్వహించడంపై నిషేధం విధించారు.

పరిచయం లేనివారిపై రంగులు వేయ్యకూడదని, వాహనాలు, భవనాలపై కలర్లు పోయకూడదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మద్యం ప్రియులకు బ్యాడ్ న్యూస్.. రంగుల పండుగ నేపథ్యంలో రెండు రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు, బార్లు, క్లబ్బులు మూతపడనున్నాయి. గురువారం సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు మద్యం దుకాణాలు, బార్లు బంద్ చేయనున్నారు. జంట నగరాల పరిధిలో 48 గంటల పాటు ఆంక్షలు అమలు ఉంటాయని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

# భారతీయులను యూక్రేన్ నుంచి ఖాళీ చేయించడం కోసం మొదలు పెట్టిన ఆపరేశన్ గంగ లోపాలు పంచుకొన్న వర్గాలతో వర్చువల్ పద్ధతిన భేటీ

న్యూఢిల్లీ, మార్చి 17:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'ఆపరేశన్ గంగ' లో పాలుపంచుకొన్న స్టేక్ హోల్డర్స్ తో ఈ రోజు న మాట్లాడారు. యూక్రేన్ నుంచి దాదాపు గా 23,000 మంది భారతీయ పౌరుల ను, మరి అదే విధం గా 18 దేశాల కు చెందినటువంటి 147 మంది విదేశీయుల ను ఆపరేశన్ గంగ ద్వారా సురక్షితం గా ఖాళీ చేయించడమైంది.సంభాషణ సాగిన క్రమం లో, యూక్రేన్, పోలండ్, స్లొవాకియా, రొమానియా, ఇంకా హంగరీ లలో భారతీయ సముదాయం మరియు ప్రైవేటు రంగం యొక్క ప్రతినిధులు ఆపరేశన్ గంగ లో పాలుపంచుకొన్నందుకు తాలు తమ అనుభవాల ను గురించి, తమకు ఎదురైనటువంటి సవాళ్లు ను గురించి వెల్లడించారు. ఈ తరహా ఒక జటిలమైనటువంటి మానవీయ ఆపరేశన్ లో వారి వంతు తోడ్పాటు ను అందించినందుకు సంతోషం తో పాటు ఒక గౌరవపూర్వకమైన భావన ను కూడా వారు వ్యక్తపరచారు.

ఈ విన్యాసాన్ని ఫలప్రదం కావడం లో అవిశ్రాంతం గా పాటుపడినందుకు భారతీయ సముదాయం నేతల ను, స్వయంసేవ సమూహాల ను, కంపెనీల ను, వ్యక్తుల ను మరియు ప్రభుత్వ అధికారుల ను ప్రధాన మంత్రి స్నేహపూర్వం గా ప్రశంసించారు. ఆపరేశన్ గంగ లో పాలుపంచుకొన్న స్టేక్ హోల్డర్స్ అందరు చాటిన దేశ భక్తి యుక్త ఉత్సాహాన్ని, సామాజిక సేవపూర్వకమైన భావన ను, జట్టు స్ఫూర్తి ని ఆయన మెచ్చుకొన్నారు. మరీ ముఖ్యం గా, వివిధ సాముదాయిక సంస్థ లను ప్రధాన మంత్రి అభినందిస్తూ, అవి కనబరచినటువంటి నిస్వార్థ సేవ అనేది భారతదేశం యొక్క నాగరకత విలువల కు ఉదాహరణ గా నిలచిందని, ఈ విలువల ను ఆయా సంస్థ లు విదేశీ గడ్డ మీద కూడాను అనుసరిస్తున్నాయన్నారు.

సంక్షోభ కాలం లో, భారతీయ పౌరులు సురక్షితం గా ఉండేందుకు పూచీపడడం కోసం ప్రభుత్వం చేసిన ప్రయాసల ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, యూక్రేన్, ఇంకా దాని ఇరుగు పొరుగు దేశాల నేతల తో తాను వ్యక్తిగతం గా జరిపినటువంటి సంభాషణ ను గుర్తు కు తెచ్చుకొన్నారు. విదేశీ ప్రభుత్వాల అన్నిటి వద్ద నుంచి అందిన సమర్థన కు గాను ఆయన తన కృతజ్ఞత ను వ్యక్తం చేశారు.

విదేశాల లో భారతీయుల సురక్షత కు ప్రభుత్వం పెద్ద పీట ను వేస్తోందని ప్రధాన మంత్రి పునరుద్ఘాటిస్తూ, భారతదేశం ఏదైనా అంతర్జాతీయ సంకటం తలెత్తిన సందర్భం లో తన పౌరుల కు సాయపడడాని కి ఎల్లప్పుడు తత్పరత తో వ్యవహరించింది అని గుర్తు చేశారు. భారతదేశం యుగ యుగాలు నుంచి వసుధైవ కుటుంబకమ్ తత్వం ద్వారా ప్రేరణ ను పొందుతూ, అత్యవసర స్థితుల లో అన్య దేశాల పౌరుల కు కూడాను మానవీయ సహాయాన్ని అందించింది అని ఆయన అన్నారు.

# వినియోగదారుల వ్యవహారాల విభాగం 'వినియోగదారుల సాధికారత వారోత్సవాలు'

న్యూఢిల్లీ, మార్చి 17:ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 75 సంవత్సరాల ప్రగతిశీల భారతదేశం మరియు దేశ ప్రజల అద్భుతమైన చరిత్ర, సంస్కృతి మరియు విజయాలను పురస్కరించుకుని వాటిని స్మరించుకోవడానికి వినియోగదారుల వ్యవహారాల శాఖ 14 మార్చి 2022న "వినియోగదారుల సాధికారత వారోత్సవాన్ని" ప్రారంభించింది.

వినియోగదారుల హక్కులు, గరిష్ట చిల్లర ధర, తయారీ తేదీ, బిఐఎస్, హాల్‌మార్క్ మొదలైన వాటి గురించి గ్రామస్థులను ఉద్దేశించి పశ్చిమ బెంగాల్ బంకురాలోని ఓండా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ తుషార్ కాంతి బంద్యోపాధ్యాయ ప్రసంగించారు.

ఈ రకమైన మొదటి చొరవలో డిపార్ట్‌మెంట్ కింద ఉన్న సంస్థల ఫీల్డ్ యూనిట్లు అంటే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ (ఐఐఎల్‌ఎం) రాంచీ, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌సిసిఎఫ్), నేషనల్ టెస్ట్ హౌస్ (ఎన్‌టీహెచ్) మరియు రీజనల్ రిఫరెన్స్ స్టాండర్డ్స్ లాబొరేటరీస్ (ఆర్ఆర్ఎస్ఎల్‌లు) ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ మరియు కాశ్మీర్, జార్ఖండ్ కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ మరియు పశ్చిమ బెంగాల్‌లోని

85 కంటే ఎక్కువ గ్రామాలలో వినియోగదారుల అవగాహన మరియు గ్రామీణ ఔట్రీచ్ కార్యక్రమాలను నిర్వహించాయి. గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో 23 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో గ్రామీణ ఔట్రీచ్ మరియు వినియోగదారుల అవగాహన కార్యక్రమాలు జరిగాయి.




భటానే గ్రామం, వసాయ్, పాల్ఘర్, మహారాష్ట్రలో కార్యక్రమం. ఎన్‌టీహెచ్, డబ్లూ ఆర్ మరియు వాటర్ టెస్టింగ్ క్యాంప్ డైరెక్టర్ ప్రసంగం

ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లు వినియోగదారుల రక్షణ చట్టం 2019, ఇండియన్ స్టాండర్డ్ మార్కులు, హాల్‌మార్క్ చేసిన ఆభరణాలు, సిఆర్ఎస్ గుర్తు, ప్యాక్ చేసిన వస్తువులపై చూడాల్సిన వివరాలు, సరైన తూనికలు మరియు కొలతల వినియోగం మరియు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 14404 లేదా 1800-11-4000లో వినియోగదారుల ఫిర్యాదును ఎలా నమోదు చేయాలనే దానిపై వినియోగదారులకు అవగాహన కల్పించాయి.

గుజరాత్‌లోని రాజ్‌కోట్ జిల్లా పెద్దారి గ్రామంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ రాజ్‌కోట్ శాఖ కార్యాలయం చేపట్టిన రూరల్ ఔట్రీచ్ కార్యక్రమం.

వినియోగదారుల హక్కులు మరియు శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఓఎఉనీలలో క్విజ్ పోటీని ప్రారంభించారు. క్విజ్ పోటీలో పాల్గొనేందుకు 13 ఏప్రిల్, 2022 వరకు అవకాశం ఉంటుంది. పాల్గొనడాన్ని ప్రోత్సహించడానికి, పాల్గొనేవారికి సర్టిఫికేట్లు / బహుమతులు అందజేయబడతాయి.

పైన పేర్కొన్న కార్యకలాపాలతో పాటు, నేషనల్ టెస్ట్ హౌస్ (ఎన్‌టీహెచ్) దాని వివిధ శాఖలలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ వస్తువులు మరియు మెటీరియల్ టెస్టింగ్ సౌకర్యాల గురించి అవగాహన పెంచడానికి సందర్శనలు మరియు ఓపెన్ హౌస్ సెషన్‌లను నిర్వహించింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ (ఐఐఎల్ఎం) రాంచీ భారతదేశంలో లీగల్ మెట్రాలజీ వ్యవస్థ మరియు దాని ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి ఒక సెమినార్‌ను నిర్వహించింది. రీజినల్ రిఫరెన్స్ స్టాండర్డ్ లాబొరేటరీ (ఆర్ఆర్ఎస్ఎల్), అహ్మదాబాద్ వినియోగదారుల రక్షణ చట్టం, భద్రత మరియు నాణ్యత కోసం బిఐఎస్ చిహ్నాలు మరియు సరైన పరిమాణాన్ని నిర్ధారించడానికి బరువులు మరియు కొలతల కోసం లీగల్ మెట్రాలజీ అవసరాలపై అవగాహన కల్పించడం కోసం వ్యాపారులు మరియు మార్కెట్ అసోసియేషన్‌లతో సమావేశాన్ని నిర్వహించింది. ప్యాక్ చేసిన వస్తువులపై అవగాహన కూడా చేపట్టబడింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, వెస్ట్రన్ రీజినల్ ఆఫీస్ లాబొరేటరీ, ముంబై..40 మంది విద్యార్థులకు ల్యాబ్ సిబ్బంది యొక్క వర్క్ ప్రొఫైల్ మరియు వివిధ ల్యాబ్‌లలో టెస్టింగ్ గురించి పరిచయం చేయడానికి ఎక్స్‌పోజర్ విజిట్‌ని నిర్వహించింది.

తమిళనాడులోని చెంగల్పట్టం వద్ద వెంగల్వాసి గ్రామంలో ఎన్‌టీహెచ్(ఎస్ఆర్), చెన్నై ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన కార్యక్రమం

# గిరిజనుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది : మంత్రి సత్యవతి

హైదరాబాద్, మార్చి 17:గిరిజనుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఇందులో భాగంగానే బడ్జెట్లో గిరిజన ఆవాసాలకు లింకురోడ్ల కోసం 1000 కోట్ల రూపాయలు, గిరిజన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి 600 కోట్ల రూపాయలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం 1700 కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు. మేడ్చల్ మండలం సోమారం గ్రామంలో 4 కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బాలికల గురుకుల పాఠశాల భవనానికి మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి సత్యవతి రాథోడ్ ఇవ్వాల (గురువారం) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి మాట్లాడుతూ.. గత ఏడాది 2కోట్ల 20 లక్షల రూపాయలతో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈ రోజు బాలికల గురుకుల పాఠశాల భవనానికి శంకుస్థాపన సందర్భంగా.. మంత్రి మల్లారెడ్డి అడిగినట్లు బంజారా భవన్‌కు కోటిన్నర రూపాయలు, ఆశ్రమ పాఠశాల భవనానికి 3 కోట్ల



రూపాయలు, నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన 8 గ్రామపంచాయతీల భవన నిర్మాణానికి 2 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్టు చెప్పడానికి సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ వచ్చిన ఏడేండ్లలో రాష్ట్రంలో 1000 గురుకులాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కోసం ఏర్పాటు చేయడం అంటే విద్యపట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేదకు అందాలి..ఆ బాధ్యత మీదే : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, మార్చి 17:: నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు చూడాల్సిన అవసరం ఉందని ఎక్సైజ్ శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సబ్ కి యోజన సబ్ కి వికాస్, జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2022-23 పై నిర్వహించిన జిల్లా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ పథకం కింద ప్రభుత్వ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని ఒక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం అమలు చేస్తామని తెలిపారు.

ఇందుకు జెడ్పీటీసీలు, ఎంపీపీలు పనుల ప్రతిపాదనలు వెంటనే పంపాలని సూచించారు. దేశంలో అత్యధికంగా 55 వేల కోట్ల రూపాయల రెవెన్యూ తెలంగాణ రాష్ట్రం కేంద్రానికి ఇస్తున్నదని, అత్యధిక జీడీపీ ఇచ్చే రాష్ట్రాలలో తెలంగాణ రెండోదని తెలిపారు.




దళిత బంధు ఈ పథకాన్ని వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందని, దీనిపై జెడ్పీటీసీలు, ఎంపీపీలు అవగాహన కలిగి ఉండాలన్నారు. మన ఊరు -మన బడి కార్యక్రమం కింద రాష్ట్రంలోని పాఠశాలల రూపురేఖలను మార్చాలన్న కృత నిశ్చయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని తెలిపారు.

అదేవిధంగా చిన్నపిల్లలకిస్తున్న కొవిడ్ వ్యాక్సిన్ , ఇతర పథకాల అమలులో ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఆదేశించారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, జెడ్పీ సీఈవో జ్యోతి ఉన్నారు.

# పొడి వాతావరణ ప్రాంతాల్లో వ్యవసాయ పరిశోధనకు అంతర్జాతీయ కేంద్రం (ఐసీఏఆర్‌డీఏ)

న్యూఢిల్లీ, మార్చి 17:పొడి వాతావరణపు ప్రాంతాల్లో వ్యవసాయ పరిశోధనకు అంతర్జాతీయ కేంద్రం (ఐసీఏఆర్‌డీఏ) దేశీయపు వ్యవ్నయోత్పత్తి కార్యక్రమాలలో ఉపయోగించడం కోసం గ్లోబల్ జెర్మ్‌ప్లాజమ్‌కు అనుసంధానతను అందిస్తుంది. గత మూడు సంవత్సరాలలో భారత దేశంలో వాణిజ్య సాగు కోసం పది అధిక దిగుబడినిచ్చే పప్పు, చిక్‌పీ మరియు బార్లీ రకాలను ఐసీఏఆర్ సంస్థతో కలిసి ఐసీఏఆర్‌డీఏ రకాలను విడుదల చేసింది. 2019లో ఆరు, 2020లో మూడు, 2021లో ఒకటి రకం వంగడాలు విడుదలయ్యాయి. ఐసీఏఆర్‌డీఏ మెరుగైన రకాల ఆహార పంటల (గోధుమ మరియు బార్లీ) మరియు పోషకాలు అధికంగా ఉండే పప్పుధాన్యాల (చిక్‌పా, లెంటిల్, గ్రాస్‌పీ/లాథైరస్ మరియు ఫాబా బీన్) పరిశోధన మరియు అభివృద్ధిలో నిమగ్నమై ఉంది. అంతేకాకుండా, ఐసీఏఆర్‌డీఏ, ఐసీఏఆర్ సంస్థలు, రాష్ట్ర/ కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కేంద్ర మరియు రాష్ట్ర శాఖల సహకారంతో వ్యవసాయ విధానాలు, నీటి ఉత్పాదక విధానాలు, పరిరక్షణ వ్యవసాయ సాంకేతికత, ఫోడర్ కాక్టస్ మొదలైన విభిన్న సహజ నిర్వహణ వ్యవస్థలపై పనిచేస్తుంది. 2014-15లో మధ్యప్రదేశ్‌లోని సెహోర్ జిల్లాలో ఫుడ్ లెగ్యూమ్ రీసెర్చ్ ప్లాట్‌ఫారమ్ స్థాపనలో భారత ప్రభుత్వం ఐసీఏఆర్‌డీఏకు సహాయం చేసింది. తర్వాత, ఐసీఏఆర్‌డీఏ పశ్చిమ బెంగాల్‌లో పప్పుధాన్యాలపై శాటిలైట్ హబ్‌ను మరియు భారతీయ వ్యవసాయ సమాజం ప్రయోజనం కోసం రాజస్థాన్‌లో సహజ వనరుల నిర్వహణపై ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈరోజు లోక్‌సభకు ఇచ్చిన ఒక లిఖిత పూర్వక సమాధానంలో తెలిపారు.

# సేంద్రియ వ్యవసాయం (గ్రీన్ ఫార్మింగ్) కోసం ప్రోత్సాహకాలు

న్యూఢిల్లీ, మార్చి 17:గంగా నది వెంబడి సేంద్రియ మరియు సహజ వ్యవసాయం, రసాయన రహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పరంపరాగత్ కృషి వికాస్ యోజన మరియు భారతీయ ప్రకృతిక కృషి పద్ధతి ద్వారా ప్రోత్సాహకాలను అందిస్తోంది.

దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పికెవివై పథకం అమలు జరుగుతున్నది. ఈ పథకం కింద రైతులకు విత్తనాలు, బయో-ఎరువులు, బయో-పెస్టిసైడ్‌లు, సేంద్రీయ ఎరువు, కంపోస్ట్/ వర్మీ కంపోస్ట్, వృక్షశాస్త్ర పదార్థాలు మొదలైన సేంద్రీయ ఇన్‌పుట్‌ల కోసం హెక్టారుకు 3 సంవత్సరాల పాటు 31000 రూపాయల ఆర్థిక సహాయం అందించబడుతుంది. దీనితోపాటు గ్రూప్/రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ పీఓ)ల ఏర్పాటు, శిక్షణ, ధృవీకరణ, విలువ జోడింపు మరియు వారి సేంద్రీయ ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం కూడా సహకారం అందించబడుతోంది. 6181 క్లస్టర్లు మరియు 123620 హెక్టార్ల భూమికి నమామి గంగే కార్యక్రమం కింద మొత్తం 120.49 కోట్ల రూపాయలు నిధులు( ఆర్కేవివై నుంచి రూ. 67.36 కోట్లు ం పికెవివై నుంచి రూ. 34.20 కోట్లు) విడుదల చేయడం జరిగింది.

ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలు, రసాయన ఎరువులు సమతుల్యంగా మరియు తెలివిగా ఉపయోగించడం వల్ల భూసారంపై ఎటువంటి హానికరమైన ప్రభావం ఉండదు. అయితే, 'దీర్ఘకాలిక ఎరువుల ప్రయోగాలు'పై ఐదు దశాబ్దాలుగా గుర్తించిన ప్రదేశాలలో ఆల్ ఇండియా కోఆర్డినేటెడ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ కింద జరిగిన పరిశోధనలు నత్రజని తో కూడిన ఎరువుల నిరంతర/అధిక వినియోగం మాత్రమే భూసారం మరియు పంటల దిగుబడిపై హానికరమైన ప్రభావాన్ని చూపుతుందని వెల్లడించాయి. సూక్ష్మ పోషకాల లోపం ఉందని కూడా పరిశోధనల్లో తేలింది. భూసారాన్ని మెరుగుపరచడానికి రసాయనిక ఎరువులు, సేంద్రియ ఎరువులను (ఎరువులు, బయో-ఎరువులు మొదలైనవి)సరైన మోతాదులో కలిపి ఉపయోగించడం ద్వారా పంటలకు సరైన పోషకాలు అందించి భూసారాన్ని పరిరక్షించవచ్చునని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సూచించింది. పప్పు ధాన్యాల పంటలు పండించడం మరియు వనరుల సంరక్షణ సాంకేతికతల ఉపయోగించాలని సూచించింది. అన్ని అంశాలపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ రైతులకు అవగాహన కల్పించి, శిక్షణ ఇస్తున్నది.

ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ న్యూట్రియంట్ మేనేజ్‌మెంట్ (ఐఎన్ఎం)ని ప్రోత్సహిస్తోంది. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించేందుకు వ్యవసాయ యార్డ్ ఎరువు (ఎఫ్ వై ఎమ్ ), సిటీ కంపోస్టు, వర్మి-కంపోస్ట్ మరియు బయో-ఎరువుల వంటి సేంద్రియ వనరులతో కలిపి ఉపయోగించడం, భూసార పరీక్షల నిర్వహణ లాంటి అంశాలతో ఈ కార్యక్రమం సమగ్రంగా అమలు జరుగుతోంది.

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వకంగా ఈ సమాచారం అందించారు.

# పార్టీ బలోపేతంపై 'రోజా'తో చర్చించా - విజయసాయిరెడ్డి



అమరావతి, మార్చి 17:పార్టీకి సంబంధించిన అన్ని అనుబంధ విభాగాలను విజయసాయిరెడ్డికి సీఎం జగన్ అప్పగించారు. దాంతో దీంతో విజయసాయి పార్టీ కార్యకలాపాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్యే రోజాతో ఆయన సమాలోచనలు జరిపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో వీరు పలు విషయాలపై చర్చించారు. ఈ విషయాన్ని విజయసాయి ట్విట్టర్ ద్వారా తెలిపారు. పార్టీ బలోపేతంపై రోజాతో చర్చించడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారతకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. మరోవైపు వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి, ఇతర రైతు నాయకులతో కూడా విజయసాయి సుదీర్ఘ చర్చలు జరిపారు. దీనిపై ఆయన ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ వైసీపీకి రైతులే వెన్నెముక అని అన్నారు. రైతుల మేలు కోసం వైసీపీ ఎప్పుడూ కృషి చేస్తుందని అన్నారు.

# మెట్రోరైలులో ప్రయాణించిన మంత్రి కొప్పులఈశ్వర్

హైదరాబాద్, మార్చి 17:రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పోలీసు గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తాతో కలిసి హైదరాబాద్ లో గురువారం మెట్రో రైలులో ప్రయాణించారు.నగరంలో రోజురోజుకూ మెట్రో ప్రయాణానికి నగర వాసులు ఆసక్తి చూపిస్తున్నారు. ఈనేపథ్యంలో నగర అందాలను వీక్షించడంతో పాటు,ట్రాఫిక్ సమస్యల నుంచి తప్పించుకోవచ్చని, అలాగే మెట్రో ప్రయాణ అనుభవం కోసం కూడా తాము మెట్రోరైల్ లో ప్రయాణించినట్టు వారు తెలిపారు. సరూర్ నగర్ లోని వి.ఎం.హోం గురుకుల పాఠశాలలో ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభించేందుకు గాను మెట్రోరైలులో అసెంబ్లీ స్టేషన్ నుంచి వి.ఎం.హోం స్టేషన్ కు వరకు మెట్రోలో ప్రయాణించారు. అనంతరం అక్కడి నుంచి వారు కారులో వి.ఎం.హోం పాఠశాల వద్దకు చేరుకున్నారు.

# ఏపీ అసెంబ్లీ సోమవారానికి వాయిదా..

అమరావతి, మార్చి 17 ఆంధ్రప్రదేశ్ శాసన సభా సమావేశాలు వాయిదా పడ్డాయి. వరుసగా నాలుగురోజు పాటు జరిగిన సమావేశాలు జరిగాయి. శుక్రవారం హోళీ పండుగ శని, ఆదివారాలు సెలవు కావడంతో సభను మూడురోజుల పాటు వాయిదా వేశారు. తిరిగి అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డి గూడెంలో సారా మరణాలపై చర్చ చేపట్టాలని టీడీపీ సభ్యులు ఈరోజు కూడా సభలో నిరసనలు నిర్వహించారు. స్పీకర్ తమ్మినేని సీతారాం పోడియం వద్దకు దూసుకెళ్లి నినాదాలు చేశారు.

ప్రశ్నోత్తరాలు సాగకుండా అడ్డుకోవడంతో టీడీపీ సభ్యుల ప్రవర్తనకు సంబంధించి స్పీకర్ రూలింగ్ ఇచ్చారు. ఇకపై సెల్‌ఫోన్లు అసెంబ్లీలోకి తీసుకురావొద్దని ఆదేశాలిచ్చారు. లోపల జరిగే యాక్టివిటీని రికార్డ్ చేసి బయట వ్యక్తులకు ఇస్తున్నారని స్పీకర్ అనుమానం వ్యక్తం చేశారు. అధికార పక్ష సభ్యులు కూడా సెల్‌ఫోన్లు తీసుకుని వస్తున్నారని టీడీపీ సభ్యులు ఆరోపించారు. కొత్త రూల్ అందరికీ వర్తిస్తుందని తమ్మినేని పేర్కొన్నారు.సభా కార్యక్రమాలకు అడ్డగించిన 11 మంది టీడీపీ సభ్యులను స్పీకర్ ఒక రోజు పాటు సస్పెన్షన్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సత్యప్రసాద్, చినరాజప్ప, రామ్మోహన్, అశోక్, సాంబశివరావు, గొట్టిపాటి రవి, రామరాజు, గణబాబు, భవానీ, జోగేశ్వరరావు, వెలగపూడి రామకృష్ణలను సస్పెన్షన్ చేశారు.

# ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించిన సింగిల్ విండో చైర్మన్లు



రాజన్న సిరిసిల్ల, మార్చి 17:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ, మార్చి 17: అశ్వారావుపేటలోని ఆయిల్ ఫామ్ తోటలను రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు సూచన మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సింగిల్విండో చైర్మన్ లు గురువారం సందర్శించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకిష్ణ రెడ్డి సింగిల్ విండో చైర్మన్లు, రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంకో రాష్ట్రం 60-70 సంవత్సరాల వరకు ఆయిల్ ఫామ్ పంటలకు ఆదరణ తగ్గదని, రైతులు రాష్ట్రమంతటా అన్ని జిల్లాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసి తద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలని తెలిపారు. అలాగే ఆయిల్ ఫామ్ పంటలపై తనకున్న అనుభవాన్ని, సాగు వివరాలను సవివరంగా రైతులకు వివరించారు.

ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన మేరకు రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు. ముఖ్యమంత్రి సూచనతో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సహకార సంఘ అధ్యక్షులు, రైతులు ఫామ్ ఆయిల్ తోటలను సందర్శించి అనేక విషయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీబి డైరెక్టర్ భూపతి సురేందర్, సింగిల్విండో చైర్మన్ లు రేగులపాటి కృష్ణదేవారావు, బీ రెడ్డి సల్మాన్ రెడ్డి, బండి దేవదాసు, ఏలేటి చిన్నారెడ్డి, గుజ్జుల రాజిరెడ్డి, భాస్కర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, రెండు వందల మంది రైతులు పాల్గొన్నారు.

# గేట్ 2022 ఫలితాల్లో గోపాలరావుపేట యువతి ప్రతిభ



రాజన్న సిరిసిల్ల, మార్చి 17:(నేటినిజం ప్రతినిధి): గేట్ 2022 ఫలితాల్లో కరీంనగర్ జిల్లా గోపాలరావుపేట గ్రామానికి చెందిన ములశ్రీత ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్‌లో గేట్ ఆల్ ఇండియా 28వ ర్యాంక్, ఎలక్ట్రానిక్స్ గేట్ ఎగ్జామ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో ఆల్ ఇండియా ర్యాంక్ 36 సాధించింది. ములశ్రీత హైదరాబాద్ జేఎన్టీయూలో 2020లో ఇంజనీరింగ్‌ను పూర్తి చేసింది. కాగా ఆమె గేట్ లో ర్యాంక్ సాధించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పలు రంగాలలో నైపుణ్యంతో కూడిన మానవశక్తిని తీర్చిదిద్దేందుకు సుప్రసిద్ధ కార్పోరేట్లతో ఏడు ఎంఓయులను చేసుకున్న ఎన్ఎంఐఎంఎస్



హైదరాబాద్, మార్చి 17: ఎస్‌వీకెఎం యొక్క నర్సీ మాంజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఓఐఎఓ) డీమ్డ్ టు బీ యూనివర్శిటీ ఇప్పుడు ఓ అవగాహన ఒప్పందాన్ని పలు రంగాలకు చెందిన ఏడు సుప్రసిద్ధ కార్పోరేట్లతో చేసుకుంది.

ఈ అవగాహన ఒప్పందాల ప్రధాన లక్ష్యం, నైపుణ్యవంతులైన మానవ శక్తిని పలు రంగాల వ్యాప్తంగా సృష్టించడం. తద్వారా వృద్ధి చెందుతున్న డిమాండ్ మరియు సరఫరా కొరత నడమ అంతరాలను పూరించనుంది. ఈ ఎంఓయులను ఎన్ఎంఐఎంఎస్ మరియు ఏడు కార్పోరేట్ సంస్థల నడుమ జరిగాయి. ఈ కార్పోరేట్ సంస్థలలో ఇంటర్నేషనల్ క్రాప్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ద సెమీ ఆరిడ్ ట్రాపిక్స్(ఇక్రిశాట్), పటాన్ చెరు(తెలంగాణా); శ్రీ బయోఈస్థటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ,హైదరాబాద్ ; వర్ష బయోసైన్సెస్ అండ్ టెక్నాలజీ ఇండియా టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ ; త్రిపుర బయోటెక్ లిమిటెడ్, హైదరాబాద్ ; ప్రహిస్తా ఇండస్ట్రీస్ లిమిటెడ్, హైదరాబాద్ ; అగ్రి లైఫ్ , సంగారెడ్డి (తెలంగాణా ) వైష్ణవి బయోటెక్ లిమిటెడ్, హైదరాబాద్ ఉన్నాయి. ఈ అవగాహన ఒప్పందం (ఎంఓయు)లో భాగంగా ఎన్ఎంఐఎంఎస్ యూనివర్శిటీ అన్ని క్యాంపస్‌లు మరియు ఈ కార్పోరేట్ సంస్థలు పరస్పరం పలు అంశాలలో సహకరించుకోవడంతో పాటుగా శిక్షణ మరియు కన్సల్టింగ్ సేవలను సైతం అందించుకోవడం ద్వారా సాంకేతిక మరియు మేనేజీరియల్ మానవ శక్తిని తీర్చిదిద్దుతారు. ఈ ఎంఓయులపై హైదరాబాద్‌లోనిఎన్ఎంఐఎంఎస్ డైరెక్టర్ డాక్టర్ తపన్ కుమార్ పాండా మరియు ప్రో? వైస్ ఛాన్సలర్ అండ్ రిజిస్ట్రార్ డాక్టర్ మీనా చింతమనేని సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మీనా పాల్గొన్నారు.

# రిచ్-విబా వారి అగ్రి-హ్యాకథాన్ విజేతల గుర్తింపు




హైదరాబాద్, మార్చి 17:రిసర్చ్ అండ్ ఇన్నొవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (ఆర్ఐసిహెచ్), వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలాజెస్ వారు, మన రైతులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్ళలో కొన్నింటిని పరిష్కరించడానికి ముందుకు రావాల్సిందిగా ఆవిష్కర్తలని ఆహ్వానించి, అగ్రి-హ్యాకథాన్ నిర్వహించేరు. మొత్తం 120 మంది విద్యార్థి ఆవిష్కర్తలు, స్టార్టప్ లు, పరిశోధకులు, అగ్రో-కంపెనీలు, వ్యవసాయ-నవప్రవర్తకులు వారి నవీన ఆలోచనలతో ఇందులో పాల్గొన్నారు. వరంగల్ లో వున్న వాగ్దావి కాలేజెస్ లో మార్చి 14, 15 తేదీల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది, ఇప్పుడు వారిలో విజేతలని గుర్తించారు. ముఖ్య అతిథులు - ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ డా. ఎన్.వి.రమణా రావు, హరి సింగ్, అడిషనల్ కలెక్టర్, వరంగల్, డాక్టర్ఉమారెడ్డి, డైరెక్టర్ - ఎఆర్ ఎస్, వరంగల్, శ్రీమతిఉషాదయాళ్, జాయింట్డైరెక్టర్, వ్యవసాయశాఖ, వరంగల్, శ్రీశ్రీనివాసరావు - జాయింట్డైరెక్టర్, ఉద్యానవనశాఖ, వరంగల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం, ఆవిష్కర్తలని అభివృద్ధి చేయడానికి సమగ్ర వేదిక రూపొందించే దిశగా వేసిన తొలి అడుగు అవుతుందని పేర్కొంటూ, దీన్ని నిర్వహించినందుకు రిసర్చ్ అండ్ ఇన్నొవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (ఆర్ఐసిహెచ్),ఎసిఐసి, సిబిఐటి వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలాజెస్ ని అభినందించేరు.

# ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖకు నిధుల డిమాండ్ పై చర్చలో పాల్గొన్న కేంద్ర మంత్రి శ్రీ జి కిషన్

న్యూఢిల్లీ, మార్చి 17:న్యూఢిల్లీ, మార్చి 17:రాజ్యసభలో ఈ రోజు ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ (డోనర్) పనితీరుపై జరిగిన చర్చకు ఈశాన్య ప్రాంత అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖలమంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి సమాధానమిస్తూ, ఈశాన్య ప్రాంతంలో శాంతి సౌభాగ్యాల కొత్త శకం ప్రారంభమైందని చెప్పారు. దేశాన్ని మార్చాలన్న (ట్రాన్స్ ఫార్మింగ్ ఇండియా) ప్రధాన మంత్రి అజెండాలో భాగంగా ఈశాన్య ప్రాంతానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

అవసరాలని అని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు..ఈ ప్రాంతం లో భద్రతా పరిస్థితిని, సుస్థిరత ను మెరుగుపరచడానికి , అనేక మైలురాయి కార్యక్రమాలు తీసుకోవడంతో, భారీ మౌలిక సదుపాయాల అభివృద్ధి, అనుసంధాన (కనెక్టివిటీ) ప్రాజెక్టులు అమలుజరుగుతున్నాయని చెప్పారు. గతంలో మాదిరిగా ఇప్పుడు ఈశాన్య ప్రాంతంలో రోడ్డు దిగ్బంధాలు, నిరసనలు, కర్ఫ్యూ, కాల్పులు వంటి పరిస్థితులు లేవని ఆయన తెలిపారు.

తిరుగుబాటు, విద్రోహ సంబంధిత సంఘటనలు 2014 లో 824 నుండి 2020 లో 163 కు గణనీయంగా తగ్గాయని మంత్రి తెలిపారు. పౌరుల, భద్రతా దళాల మరణాలు కూడా మరణం గణనీయంగా తగ్గాయని ఆయన పేర్కొన్నారు.అదే సమయంలో తిరుగుబాటు వర్గాలతో వారి పునరావాసం కోసం ఆర్థిక ప్యాకేజీల గ్రాంట్లతో పాటు శాంతి సుస్థిరతలను పునరుద్ధరించడానికి అనేక చారిత్రాత్మక ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు కూడా ఆయన చెప్పారు.

భద్రతా వాతావరణం మెరుగుపడడంతో ఈశాన్య ప్రాంతంలో పెట్టుబడుల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అంతర్జాతీయ , దేశీయ వ్యాపార సంస్థలు ఆసక్తి గా ఉన్నాయని శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు.

ఇంకా, అభివృద్ధి ప్రక్రియను మార్ కి ఎబిజీ వేగవంతం చేయడానికి ఈశాన్య ప్రాంతానికి బడ్జెట్ ను భారీగా పెంచినట్లు ఆయన తెలిపారు. ఈశాన్య ప్రాంతానికి 54 కేంద్ర మంత్రిత్వ శాఖల మొత్తం స్థూల బడ్జెట్ మద్దతులో సుమారు 110% పెరుగుదల ఉందని, 2014 లో 36,108 కోట్ల నుండి 2022-23 లో 76,040 కోట్లకు పెరిగిందని ఆయన వివరించారు. ఈశాన్య ప్రాంతానికి కొత్తగా ప్రకటించిన 'ప్రధాన మంత్రి డెవలప్ మెంట్ ఇనిషియేటివ్ ఫర్ నార్త్ ఈస్ట్' పిఎం - డివైన్ కింద 1500 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం ద్వారా, జీవనోప యోగ కార్యకలాపాలకు వీలు కల్పించడం ద్వారా గతి శక్తి స్ఫూర్తితో వృద్ధి వేగాన్ని మరింత శీఘ్రతరం చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

రోడ్డు, రైలు, విమాన అనుసంధానాన్ని పెంచే దిశగా ముందడుగు వేస్తున్నట్లు కూడా శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు. ఈశాన్య ప్రాంతాన్ని దేశ వృద్ధి ఇంజిన్ గా మార్చేలా రైలు కనెక్టివిటీని అభివృద్ధి చేయడానికి భారీ ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు..2014-2021 లో రైలు అనుసంధానాన్ని మెరుగు పరచ డానికి రూ.39,000 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

అత్యుత్తమ శాస్త్రీయ ,ఇంజనీరింగ్ ప్రమాణాలను అవలంబిస్తున్నామని, ఈ ప్రాంతం యొక్క కఠినమైన భూభాగం ,స్థలాకృతి కూడా ప్రభుత్వ ప్రయత్నాలను నిరోధించలేదని కేంద్ర మంత్రి అన్నారు. మణిపూర్ - జిరిబామ్ ఇంఫాల్ రైలు మార్గాన్ని ఇందుకు ఉదాహరణ గా పేర్కొంటూ, ఇది 141 మీటర్ల ఎత్తైన పైర్ వంతెన గా ప్రపంచ రికార్డు నమోదు చేసిందని చెప్పారు.

రాజధాని అనుసంధాన ప్రాజెక్టు ఈశాన్య ప్రాంత అభివృద్ధిలో ఒక నూతన అధ్యాయాన్ని జోడిస్తుందని కూడా ఆయన స్ప ష్టం చేశారు.

2014 కు ముందు అస్సాం రాజధాని గౌహతి మాత్రమే అనుసంధానించబడి ఉ ందని, నేడు మూడు రాష్ట్రాలు ఇప్పటికే అనుసంధానించబడ్డాయని, మిగిలిన ఐదు క్యాపిటల్ రైల్ కనెక్టివిటీ ప్రాజెక్టులు రూ. 45016 కోట్ల వ్యయంతో కొనసాగు తున్నాయని తెలిపారు.

ఈ ప్రాంతం రహదారి -హైవే నెట్ వర్క్ కూడా మునుపెన్నడూ లేని స్థాయి లో బలోపేతం అవుతోందని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు భారత ప్రభుత్వం రూ.41,546 కోట్లు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు. . ఉడాన్, కృషి ఉడాన్ ల ద్వారా విమాన అనుసంధానానికి గత కొన్ని సంవత్సరాలలో చాలా ప్రోత్సాహాన్ని పొందామని, దీని వల్ల ఈ ప్రాంతంల పర్యాటక , వాణిజ్యం, పెట్టుబడులకు ఉ త్తం లభించిందని తెలిపారు. అంతేకా కుండా,గత ఏడు సంవత్సరాలలో ఈ ప్రాంతంలో టెలికాం కనెక్టివిటీని న పెంచడానికి 10% జిబిఎస్ కింద రూ.3466.10 కోట్లు ఖర్చు చేసినట్టు శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు.

"యాక్ట్ ఈస్ట్ విధానం" లో భాగం గా అగర్తలా - బంగ్లాదేశ్ తో అఖూరా రైల్ లింక్, మయన్మార్ తో కలదాన్ మల్టీమోడల్ ప్రాజెక్ట్ ,భారతదేశం-మయన్మార్-థాయ్ లాండ్ త్రిముఖ రహదారి వంటి ఈశాన్య ప్రాంతంతో ముఖ్యమైన అంతర్జాతీయ అనుసంధాన ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ను మంత్రి నొక్కి చెప్పారు.

2014 నుండి 10,000 కోట్లకు పైగా వ్యయంతో విద్యుత్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కేంద్రం కృషి చేసిందని, ఇది విద్యుత్ అనుసంధానాన్ని ప్రోత్సహించడంలో పనిచేసిందని, ఈశాన్య ప్రాంతంలో పారిశ్రామికీకరణకు దోహదపడుతుందని శ్రీ రెడ్డి అన్నారు.

జాతీయ జలమార్గం-2 (బ్రహ్మపుత్ర నది, 891 కి.మీ) సాదియా నుండి బంగ్లాదేశ్ సరిహద్దు మరియు జాతీయ జలమార్గం-16 (రివర్ బారక్, 121 కి.మీ) భాంగా-లఖీపూర్ విస్తరణ ఇండో-బంగ్లాదేశ్ ప్రోటోకాల్ (ఐబిపి) మార్గంతో సహా ఎన్ఈఆర్ లో ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.

ఎఫ్ సిఐ కోసం 200 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను తీసుకువెళుతున్న ఎంవి లాల్ బహదూర్ శాస్త్రి కార్గో నౌక బంగ్లాదేశ్ మీదుగా గౌహతిలోని పండూకు చేరుకుందని, ఇది ఈశాన్య ప్రాంత అభివృద్ధి గాథలో లో ఒక మైలురాయి ఘటన అని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ఈశాన్య ప్రాంతానికి వ్యవసాయం ప్రాముఖ్యతను తెలియచేస్తూ, 2021-22 నుండి 2025-26 వరకు వంట నూనెలు - -ఆయిల్ పామ్ (ఎన్ ఎంఇఒ-ఒపి) పై ఆమోదించిన జాతీయ మిషన్ - మొత్తం రూ.11,040 కోట్ల వ్యయంలో 50% కంటే ఎక్కువ తో ప్రస్తుతం ఉన్న 38,000 హెక్టార్లకు మించి ఎన్ఈఆర్ లో 3.38 లక్షల హెక్టార్లను కవర్ చేయాలనే లక్ష్యం నిర్దేశించిందని చెప్పారు.

యువత ఆకాంక్షలకు ప్రభుత్వం ఇచ్చే ప్రాముఖ్యతపై కూడా మంత్రి మాట్లాడారు. క్రీడలలో యువత సామర్థ్యాన్ని గుర్తిస్తూ, మణిపూర్ లో నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని రూ.643 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆరోగ్య మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం 2014-15 నుంచి ఆరోగ్య రంగంలో రూ.25589.72 కోట్లు ఖర్చు చేసిందని, ఇందులో డోనర్ మంత్రిత్వ శాఖ రూ.548.32 కోట్ల ను ఈశాన్య ప్రాంతం లోఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి ముఖ్యంగా ఇటీవల కోవిడ్-19 మహమ్మారిపై పోరాడేందుకు వెచ్చించిందని శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు. గువాహతి లో 1,123 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ఎయిమ్స్ గురించి (2022లో పూర్తి కానుంది) కూడా మంత్రి ప్రస్తావించారు.

భారతదేశం అభివృద్ధి కి ఈశాన్య ప్రాంతం అభివృద్ధి కీలకమని స్పష్టం చేస్తూ, ఈశాన్య ప్రాంత అభివృద్ధి దిశగా సభ్యులందరూ సమిష్టిగా పనిచేయాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు.

# టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు






రాజన్న సిరిసిల్ల, మార్చి 17:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ, ప్రతినిధి మార్చి 17: టీఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ,కష్ట సుఖాల్లోఆపద్బాంధవుడు,అయినా ,జననేత ఏనుగు మనోహర్ రెడ్డినిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని,మరెన్నో ఇలాంటి పుట్టినరోజులుజరుపుకోవాలని రాజన్న ఆలయంలో కోడె మొక్కులు చెల్లించి, పూజలు చేశారు. అనంతరం ఆలయ ముందు భాగంలో టపాసులు పేల్చి, కేక్ కటింగ్ చేశారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, జోగిని శంకర్, మారం కుమార్, గోలి మహేష్,కుమ్మరి శ్రీను, నీలం కల్యాణి - శేఖర్, కొండ కనకయ్య,నాయకులు యామ తిరుపతి,సుమన్, అంజయ్య, వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి, క్రాంతి, రాము, రవి, శ్రీనివాస్, శేఖర్,.రాఘవ రెడ్డి ,సదానందం,సతీష్ రెడ్డి ,కరుణ్, కొండ శేఖర్,ముత్త మహేష్ తదితరులు ఉన్నారు.

# కళాకారుడు ఎల్ల పోశెట్టి జీవితచరిత్రపై డాక్యుమెంటరీ




హైదరాబాద్, మార్చి 17:వేములవాడ నృత్య కాలానికేథన్ సేవా సంస్థ అధ్యక్షుడు, ప్రముఖ కళాకారుడు ఎల్ల పోశెట్టి జీవిత చరిత్రపై తీస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డిజిటల్ డెవలప్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మురళిదర్ బిర్జ అశోక్ కుమార్ ఫిల్మ్ డైరెక్టర్ దేశపాండే పేర్కొన్నారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర ఫిలిం డిజిటల్ డెవలప్ మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ దేశపాండే మాట్లాడుతూ ఎల్లా పోశెట్టి తమ జీవిత కాలంలో తెలంగాణ రాష్ట్రములోని ప్రాచీన, సాంప్రదాయ, ఆధ్యాత్మిక కళలు పరిరక్షణ కోసం కృషి చేస్తూ, వాటి పరిరక్షణ కోసం అహర్నిశలు పనిచేస్తుండడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఎల్లా పోశెట్టి సేవలు అందరికి తెలిసేలా ఈ డాక్యుమెంటరీని రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు శ్రీ వరాల దేవయ్య, తిగుళ్ల శ్రీహరి శర్మ, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల తిర్మలాగౌడ్, బొజ్జ కనకయ్య, సంస్థ గౌరవ అధ్యక్షులు సామినేని బాలు, కనపర్తి హన్మాండ్లు, నృత్య కళానికేతన్ అధ్యక్షులు గంగ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మనువాద లక్ష్మి నారాయణ, సంస్థ సలహా దారు మారం ప్రవీణ్, సభ్యులు వెదిరె రవి, అన్నారం హరీష్ లు ఉన్నారు.

# మహీంద్రా విశ్వవిద్యాలయంలో స్త్రీ, పురుష సమానత్వ వర్క్‌షాప్‌లు



హైదరాబాద్, మార్చి 17: ప్రముఖ మల్టీ-డిసిప్లినరీ యూనివర్శిటీ, పరిశ్రమ-అకాడెమియా సహకారం ద్వారా వినూత్నమైన ఉన్నత విద్యపై దృష్టి సారించిన మహీంద్రా విశ్వవిద్యాలయం, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు వేడుకలను నిర్వహించింది. భవిష్యత్ పౌరులకు మెరుగైన ప్రపంచం కోసం సేవలో విద్యను అందించాలనే విశ్వవిద్యాలయ లక్ష్యానికి అనుగుణంగా ఈ కార్యక్రమం ప్రణాళిక చేయబడింది. భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు, అన్యాయాలపై విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం సహాయపడింది. "సుస్థిరమైన రేపటి కోసం లింగ సమానత్వం నేడు" అనే అంశంపై వ్యాసరచన పోటీ, "మహిళలకు వివాహానికి చట్టబద్ధమైన వయస్సును పెంచడం: సమానత్వం వైపు ఒక అడుగు లేదా రాజకీయ ఎత్తుగడ" అనే అంశంపై చర్చతో సహా వివిధ కార్యకలాపాలు ఈ చొరవలో భాగంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు అధ్యాపకుల నుండి క్రియాశీల భాగస్వామ్యంతో.యూనివర్శిటీ 'బ్లైండ్‌స్పాట్' అనే ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది, ఇది సమాజంలో సాధారణ లైంగికత డెమోలు వీడియోల ద్వారా పాల్గొనేవారిలో లింగ సున్నితత్వం అనే క్లిష్ట అంశాన్ని పరిష్కరించే లక్ష్యంతో ఉంది. మహీంద్రా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదురి మాట్లాడుతూ, "లింగ సమానత్వం మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై అవగాహన పెరగడం క్లిష్టమైన సమస్యగా మారింది. మన ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మన దేశంలోని మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు, అయినప్పటికీ వారి సామర్థ్యం ఉన్నప్పటికీ, మహిళలు వర్క్‌ఫోర్స్‌లో చేరడానికి ఆర్థిక వ్యవస్థకు సహకరించడానికి తరచుగా కష్టపడతారు. మన దేశంలోని మహిళలు ఎలాంటి టోపీని ధరించగలిగే సామర్థ్యం కలిగి ఉన్నారు.

# నిజామాబాద్ జిల్లా శతక కవులు

తెలుగు సాహిత్యంలో ఎన్ని ప్రక్రియలు మారినా ఎన్ని ప్రక్రియలు చోటుచేసుకున్న తన ఉనికిని కోల్పోకుండా జీవనదిలా కొనసాగుతూ వస్తున్న ప్రక్రియ శతకం. తెలుగు సాహిత్యం నందు శతక వాఙ్మయమునకు విశిష్ట స్థానం ఉన్నది. శతం అను పదము నూరు సంఖ్యను సూచించుట తెలిసిన విషయమే." శతమానంభవతి శతాయుష్యం"మొదలగు వేద వాక్యములందు శత సంఖ్యను శుభసూచకముగా వాడడం జరిగింది. ఒక మంచి మాట ఎన్నో క్రతువుల కన్నా గొప్పదని నన్నయ చెప్పిన ద్వారా మనకుతెలుస్తున్నది అటువంటి మంచి మాటలువందల పద్యాలలో చెప్పినచో అది ఎంతగొప్పదో ఊహించుకోవచ్చు ఈ భావన శతకవాఙ్మయము ఆవిర్భావమునకు మూలిక కావచ్చు.

ఆధునికతను సాహిత్య ప్రక్రియలు ఎలా జీర్ణించుకున్నాయో అదేవిధముగా శతక ప్రక్రియ కూడా జీర్ణించుకుంది. కొంతమంది అనుకుంటున్నట్టు పద్యాలు, శతకాలు, అవధానాలు ఒక ప్రత్యేక వర్గానికే సంబంధించినవి అనే మాట పాత బడుతుంది అందువల్ల వీటిని తెలుగులో ఒక సాహిత్య ప్రక్రియగా గుర్తించినప్పుడు ఎటువంటి ఇతర చర్చలకు దారి తీయవు. శతకాలు సర్వసాధారణంగా ఆత్మాశ్రయ మైనవి. ఈ మధ్యకాలంలో నిజామాబాద్ జిల్లాలోని కవులు శతక సాహిత్యం పై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు.

కంజర్ల సింగరాచార్యులు ఈయన రామారెడ్డి మండలం రెడ్డి పేట గ్రామ నివాసి 1828 నుంచి 1830లో జన్మించారు అని చెప్పవచ్చు. ఈయనే నిజామాబాద్ జిల్లా మొట్టమొదటి శతక కవి అని చెప్పవచ్చు తిరుపతి వెంకటేశ్వర అనే మకుటంతో 128 ఉత్పలమాలా వృత్తాలలో శ్రీమత్తిరుపతి వెంకటేశ శతకాన్ని రచించినాడు. శతక ఆరంభంలో దీనిని ధాతృ నామ సంవత్సరం మార్గశిర బహుళ దశమి నాడు రాసినట్లు పేర్కొన్నాడు. ధాతృనామ సంవత్సరం 1876 లో వచ్చింది. నిజామాబాద్ జిల్లా తొలి శతక కవి కంజర్ల సింగరాచార్యులు. "కంజర్ల వంశీయులు అందరూ కవులే అన్న విషయం ఈ లిఖిత ప్రతి వల్లనే తెలుస్తున్నది. వారు రాసిన పుస్తకాల వివరాలు మాత్రం లభించడం లేదు. నిజామాబాద్ జిల్లా తొలి శతక కవి, రచయిత సింగరాచార్యులు మరిన్ని రచనలు చేసి ఉంటాడు. అవి మరుగున పడిపోయి ఉంటాయి. భావి పరిశోధకులకు అవి లభిస్తే నిజామాబాద్ జిల్లా సాహితీ సౌరభాలు మరింత గుభాలిస్తాయి." అని ప్రముఖ సాహిత్య పరిశోధకులు కీర్తిశేషులు డాక్టర్ చాట్ల నర్సయ్య గారి వ్యాసం ద్వారా తెలుస్తోంది. రెడ్డి శెట్టి హనుమద్దాసు ఈయన బీబీపేట గ్రామం నివాసి. ఈయన రాసిన శతకం సాంబ శతకం 1897 ప్రాంతంలో రచించినట్లు తెలుస్తున్నది. ఈ శతకము తోడు వునూరి కొండయార్యునిచే సరిచేయబడి గ్రంధకర్త గారి ద్రవ్యంచే ముద్రించబడినది. ఈ శతకం కంద పద్యాలలో రాశారు. ఈయనే రచించిన మరో శతకం జీవబోధ శతకం. జీవమా అనే మకుటంతో చంపకమాల వృత్తాలలో రాశారు. బాబా రాయుడు తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడికి చెందిన ఈయన రాసిన రాజరాజేశ్వర శతకం లభిస్తున్నది. దీని రచనా కాలం 1900 ప్రాంతం. స్థానిక రాజరాజేశ్వర స్వామికి అంకితమిచ్చిన ఈ శతకం సీస పద్యాలలో ఉంది." పర్వత నివేశ కృష్ణాజివాడ వాస రాజరాజేశ్వర శ్రీ బాబ రాయ పోష!" అనేది దీని మకుటం.

పరికిపండ్ల వెంకట నరసయ్య ఈయన దోమకొండ మండలం బీబీపేట గ్రామ నివాసి. క్రోధన ఆషాఢ శుద్ధ నవమి తేదీ: 30 జూన్ 1925 న శ్రీమతి రామలక్ష్మి శ్రీ రామయ్య గార్లకు జన్మించారు ఈయన అధ్యాపకుడిగా పనిచేశారు. ఈయన రచించిన శతకాలు శ్రీ ముకుంద శతకం ,శ్రీ రాజేశ శతకం గాయత్రీ మాతృ అర్చన శతకం, సుప్రసన్న ఆంజనేయ స్తుతి శతకం. డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ ఈయన సంస్కృతాంధ్ర విద్వత్కవి, అష్టావధాని, శిరోమణి. 1956 జూలై 17 వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలోని రామారెడ్డి గ్రామంలో సంప్రదాయ కుటుంబంలో శ్రీమతి అయాచితం జయలక్ష్మీ దేవి, శ్రీ అనంత రాజశర్మ పుణ్యదంపతులకు జేష్ఠ పుత్రునిగాజన్మించారు. 1961 నుండి 1967 వరకు ప్రాథమిక విద్యను కామారెడ్డి జిల్లా లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పూర్తి చేశారు. 1967 నుండి 1973 వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వర వేద సంస్కృత పాఠశాల లో సంస్కృతంలో ఎంట్రన్స్ కోర్సు పూర్తిచేశారు. 1973 నుండి 1977 వరకు తిరుపతిలోని ప్రాచ్య కళాశాలలో వ్యాకరణ శిరోమణి అనే టైటిల్ కోర్సును పూర్తి చేసి విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులయ్యారు. ఈయన 12 శతకాలు రచించారు. 50కిపైగా సంస్కృతాంధ్రాలలో పుస్తకాలు ప్రచురించారు. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుండి సంస్కృతంలో అనేకంగా అమరవాణి ప్రసంగాలు చేశారు. ఆకాశవాణి నిజామాబాద్ కేంద్రం నుండి పలు సంగీత రూపకాలు,ప్రసంగాలు, కవితా గానాలు ప్రసారం చేయబడ్డాయి.

ఆచార్య సి పుండరీక శర్మగారు కామారెడ్డి నందు మకర సంక్రాంతి 14-01-1939న కీర్తిశేషులు శ్రీ నారాయణ శాస్త్రి కీర్తిశేషులు నరసమాంబ గార్ల దంపతులకు జన్మించారు. వీరు మే 10,2002న స్వర్గస్థులైనారు. ఈయన విశ్రాంత ఉపన్యాసకులు. ఈయన రచించిన శతకాలు శ్రీ రామలింగ శతకము, శ్రీ రఘుకుల సార్వభౌమ శతకము. ఆకుల వెంకట రాములు గారు అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామం సదాశివనగర్ మండలానికి చెందిన వారు. ఆకుల రామమూర్తి, రాజవ్వ గార్ల పుణ్యదంపతులకు జన్మించారు. శివభక్తుడు గా ప్రసిద్ధి చెందారు. వృత్తిరీత్యా తెలుగు ఉపాధ్యాయులు. ఈయన రచించిన శతకాలు నీలకంఠేశ్వర శతకము, వేములవాడ రాజలింగ శతకము, వీరభద్రేశ్వర శతకము.


మత్రిపల్లి శ్రీధరాచార్యులు డిచ్పల్లి మండలం మిట్టపల్లి గ్రామంలో 16-12-1966 నా శ్రీమతి మత్రిపల్లి ఆండాళమ్మ, శ్రీ శ్రీనివాసాచార్యులు అనే దంపతులకు జన్మించారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయులు. సాహిత్య సేవ ,పుస్తక పఠనం పద్యరచన,యజ్ఞయాగాది కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనుట ప్రవృత్తిగా కలిగినవారు. ఈయన రచించిన శతకాలు శ్రీ లక్ష్మీ నరసింహ శతకం, తిరుమలేశ శతకం, వాసర్వేశ్వరి శతకం. ఎండల నరసింహులు గారు 16 -2 -1950న నిజామాబాదు లో జన్మించారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయులు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈయన రచించిన శతకాలు శ్రీ నారసింహ శతకం, కుంతీపుత్రుడు శతకం, బాలా శతకం, బ్రహ్మేంద్ర శతకం. పబ్బ మురళి బోధన్ మండలం లో జన్మించారు. తల్లిదండ్రులు కీర్తిశేషులు శ్రీమతి యమునమ్మ, కీర్తిశేషులు రాజలింగయ్య. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేసి ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ చేశారు. ఈయన రచించిన శతకాలు మురళీ శతకం, పద్మ మురళి మాట పసిడి మూట శతకం. డాక్టర్ జి అశోక్ శర్మ నిజామాబాద్ వాస్తవ్యులు. రామడుగు ధర్పల్లి మండలం. తల్లిదండ్రులు కీర్తిశేషులు గణపతి రాజమణి, అనంతము జోషి. ఈయన గురువులు శ్రీయుతులు సచ్చిదానంద, చిక్కల పుండరీక శర్మ, డాక్టర్ అవధానం రంగనాథ వాచస్పతి, మేడవరం అనంత కుమార్ శర్మ ,ఆచార్య అయినవోలు ఉషాదేవి, డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ. విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారిగా కూడా పని చేశారు. ఈయన రచించిన శతకాలు శ్రీ కామేశ్వరీ శతకము, మహాకాల శతకము, శ్రీ లక్ష్మీ నృసింహ శతకము.



-పెరుముల కైలాస్,
పరిశోధక విద్యార్థి,
ఉస్మానియా విశ్వవిద్యాలయం
సెల్:918500609578

# 2021లో మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ డేటాలో భారతదేశం అత్యధిక వృద్ధిని నమోదు చేసింది

హైదరాబాద్, మార్చి 17: 4జి మొబైల్ డేటా 2021లో 31% పెరుగుదలను నమోదు చేసింది, 2021లో ఒక్కో వినియోగదారుకు సగటు నెలవారీ డేటా ట్రాఫిక్ 26.6% పెరిగింది అని అన్నారు. గత ఐదేళ్లలో భారతదేశం తన మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ చందాదారులను 345 మిలియన్ల నుండి 765 మిలియన్లకు రెట్టింపు చేసిందని తెలిపారు. 2025 నాటికి 1-ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఎకానమీగా మారడానికి అనుసంధానించబడని మరియు ముందుకు సాగుతున్న భారతదేశాన్ని అనుసంధాని ంచడంలో 5జి ప్రధాన పాత్ర పోషిస్తుం దన్నారు. నోకియా వార్షిక మొబైల్ బ్రాడ్ బ్యాండ్ ఇండెక్స్ నివేదిక 2022 ప్రకారం, గత ఐదేళ్లలో 53% కాంపౌండెడ్ వార్షిక వృద్ధి రేటుతో, భారతదేశం ప్రపంచంలో అత్యధిక డేటా వినియోగాన్ని కలిగి ఉంది. పెరుగుతున్న డేటా వినియోగదారుల సంఖ్య ఒక్కో వినియోగదారుని వినియోగం డిజిటల్ ఇండియా దృష్టిని సాకారం చేసుకునే దిశగా




దేశం ముందుకు సాగడానికి సహాయపడు తోంది. 2021లో డేటా ట్రాఫిక్ 31% పెరిగింది, సగటు మొబైల్ డేటా వినియోగం ప్రతి వినియోగదారుకు నెలకు 17జిబికి చేరుకుంది. భారతదేశం యొక్క పెరుగుతున్న 4జి నెట్‌వర్క్‌లు 2021లో దాదాపు అన్ని మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ట్రాఫిక్‌ను కలిగి ఉన్నాయి. 2021లో 40 మిలియన్ల కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్‌లు జోడించబడ్డారు లేదా 4జి సేవలకు అప్‌గ్రేడ్ చేయబడ్డారని నివేదిక వెల్లడించింది. భారతదేశం 2021లో 30 మిలియన్ 5జి పరికరాలతో సహా 160 మిలియన్లకు పైగా స్మార్ట్‌ఫోన్‌ల అత్యధిక షిప్‌మెంట్‌ను నమోదు చేసింది, యాక్టివ్ 4జి సామర్థ్యం గల పరికరాలు 80% దాటాయి మరియు క్రియాశీల 5ఉ సామర్థ్యం గల పరికరాల సంఖ్య 10 మిలియన్లను దాటింది. 2025 క్యాలెండర్ సంవత్సరం నాటికి వినియోగదారుల స్వీకరణ స్మార్ట్‌ఫోన్ వినియోగదారు




Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com